

గిరిజనులకు న్యాయం చేస్తాం

నాడు జీవో 275ను తీసుకువచ్చి, వేలాది మంది గిరిజనులకు ఉపాధ్యాయులుగా అవకాశం కల్పించింది టీడీపీయే

ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

- జీవో 3కి ప్రత్యామ్నాయంపైనా కసరత్తు
- వారి హక్కులకు రక్షణ కల్పిస్తాం
- అరకు కాఫీకి ప్రపంచ స్థాయి మార్కెటింగ్



ఆదివాసీ దినోత్సవంలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

పాడేరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):

గిరిజనులకు ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. పాడేరు మండలం లగిశపల్లిలో శనివారం నిర్వహించిన ఆదివాసీ దినోత్సవంలో జీవో 3, గిరిజనులకు టీచర్ ఉద్యోగాల గురించి ఆయన ప్రస్తావించారు. 1986లో తెలుగుదేశం ప్రభుత్వం ఏజెన్సీలోని టీచర్ పోస్టులు గిరిజనులకే ఇవ్వాలని నిర్ణయించి జీవో 275ను తీసుకువచ్చి, వేలాది మందికి ఉపాధ్యాయులుగా అవకాశం కల్పించిందన్నారు.



కాఫీ తోటలను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి

అయితే ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోత్సాహంతో కొట్టివేశారని, దానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి గిరిజనులకు న్యాయం చేయాలనే లక్ష్యంతోనే 2000లో జీవో 3ను తీసుకువచ్చామన్నారు. దానిని సైతం 2020లో సుప్రీంకోర్టు కొట్టి వేసిందన్నారు. అయితే గతంలో జీవో 275, ఇప్పుడు జీవో 3 పోవడానికి కాంగ్రెస్, వైసీపీలే కారణమని సీఎం ఆరోపించారు. వైసీపీ హయాంలో జీవో 3 రద్దయితే దానిపై కనీసం కౌంటర్ కూడా వేయలేదన్నారు. గిరిజనుల హక్కులను కాపాడే విధానం అదేనా? అంటూ వైసీపీని సీఎం ప్రశ్నించారు. జీవో 3కి ప్రత్యామ్నాయం రూపొందించి, భవిష్యత్తులో గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తిరిగి వారి హక్కులు వారికి దక్కేలా చేస్తానన్నారు. జీవో 3 రద్దయిన తరువాత వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ గిరిజనులకు న్యాయం చేయడానికి కనీసం ప్రయత్నం చేయలేదన్నారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో బ్రిటీష్‌వాళ్లను ఎదురించిన గిరిజనులు సైతం వైసీపీ ప్రభుత్వానికి భయపడి జీవో 3పై పోరాటం చేసేందుకు భయపడ్డారని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమంపై వైసీపీకి చిత్తశుద్ధి లేదని, గిరిజనులకు న్యాయం చేసేదే తామేనన్నారు. జీవో 3 రద్దు నేపథ్యంలో గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి, వారికి న్యాయం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. అందుకుగాను కసరత్తు చేస్తున్నామని, ఇప్పటికే ... మిగతా 8వ పేజీలో



వంజంగి గ్రామంలో వంతాల కొండమ్మ అనే గిరిజన మహిళ ఆతిథ్యం స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు

శెట్టిపాలెంలో కాఫీ పౌడర్ తయారీ కేంద్రం

- పాడేరు పర్యటనలో వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు



పాడేరులో వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తున్న సీఎం చంద్రబాబు

మాకవరపాలెం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):

మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో కాఫీ పౌడర్ తయారీ కేంద్రం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. శనివారం పాడేరు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. శెట్టిపాలెంలో 12 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండడం ఈ గ్రామానికి కలిసొచ్చింది. వాస్తవానికి ఈ కేంద్రం ఏర్పాటుకు నర్సీపట్నం నియోజకవర్గంలోని బలిఘట్టం, డౌనూరు, నాతవరం, కోటవురట్ల, తదితర గ్రామాల్లో భూములను ... మిగతా 8వ పేజీలో

ఇ-ఆటోల మొరాయింపు

10 వాహనాలకు గాను ఐదు మూలకు చేరిన వైనం

- మూడు, నాలుగు రోజులకోసారి చెత్త సేకరణ
- దుర్గంధంతో జనం ఇబ్బందులు



పాత మునిసిపల్ కార్యాలయంలో ఇ-ఆటోలు

నర్సీపట్నం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి):

పారిశుధ్య నిర్వహణకు ఉపయోగిస్తున్న ఇ- ఆటోలు తరచూ మొరాయిస్తున్నాయి. గత ప్రభుత్వంలో క్లాప్ పథకంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా నర్సీపట్నం మునిసిపాలిటీకి అరటన్ను సామర్థ్యం గల 10 ఇ-ఆటోలను రూ.40 లక్షలతో కొనుగోలు చేశారు. అయితే వినియోగంలోకి రాక ముందే నాలుగు వాహనాలకు స్టార్టింగ్ సమస్య వచ్చింది. బ్యాటరీల సామర్థ్యం తగ్గి పోయి స్టార్టింగ్ సమస్య ఉత్పన్నమై ఇబ్బంది పెడుతున్నాయి. ఇటీవల ఆటో బ్యాటరీలు పని చేయకపోవడంతో మూడు ఆటోలు మూలకు చేరాయి. వాటిని రిపేరు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఐదు ఆటోలను మాత్రమే చెత్త రవాణాకు వాడుతున్నారు. మరో ఐదు ఆటోలు స్టార్టింగ్ సమస్య కారణంగా మూలకు చేరాయి. వార్డుల్లోని ఇరుకు రోడ్లలో ట్రాక్టర్లతో చెత్త సేకరణ కష్టం కాబట్టి ఆటోలు అందుబాటులో ఉంటే ఉపయుక్తంగా ఉంటుందని స్థానికులు భావిస్తున్నాయి.

రోజూ 30 టన్నుల చెత్త ఉత్పత్తి

మునిసిపాటీలోని 28 వార్డుల్లో 19,646 ఇళ్ల నుంచి చెత్త సేకరణ చేయాల్సి ఉంటుంది. నర్సీపట్నం, పెదబొడ్డేపల్లి, బలిఘట్టంలోని కూరగాయల మార్కెట్లు, మెయిన్ రోడ్డు షాపులు, వార్డులలో ఇంటింటికి తిరిగి సేకరించిన చెత్త కలిపి ప్రతీ రోజు 30 టన్నులు ఉత్పత్తి అవుతుంది. చెత్తను బలిఘట్టంలోని ఘన వ్యర్థాల నిర్వహణ యార్డుకు తరలించాలి. ఇంటింటికి వెళ్లి తడి, పొడి, ప్రమాదకర చెత్త సేకరణకు కేవలం ఒక సాధారణ ఆటో, 5 ఎలక్ట్రానిక్ ఆటోలు తిరుగుతున్నాయి. మెయిన్ రోడ్లు, మార్కెట్లు, బలిఘట్టం కంపోస్ట్ యార్డుకి చెత్తను తరలించడానికి ఆరు ట్రాక్టర్లు వినియోగిస్తున్నారు. దీంతో ప్రతి రోజూ తడి, పొడి, ప్రమాదకర చెత్త సేకరణ సరిగ్గా జరగడం లేదు. డ్రైనేజీల్లో పూడిక 10 రోజులకు ఒకసారి కూడా తీసే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ ద్వారా మునిసిపాలిటీకి మంజూరైన 10 ఇ-ఆటోలు ఉపయోగపడితే వార్డులలో చెత్త సేకరణ మరింత సులభంగా ఉండేది. ఈ ఆటోలు తరచూ మరమ్మతులకు గురికావడంతో వార్డులలో చెత్త సమస్య తప్పడం లేదు. మూడు, నాలుగు రోజులకు ఒకసారి చెత్త సేకరణ జరుగుతోంది. దీంతో స్థానికులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇ-ఆటోలు అన్నీ వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గంజాయి మత్తులో ఘాతుకం

- వృద్ధురాలిని హత్య చేసిన యువకుడు - 8లో

బదిలీ టీచర్లకు అందని జీతాలు

ఉమ్మడి జిల్లాలో 1,200 మంది ఎదురుచూపు

- ఇప్పటికి రెండు నెలలు పెండింగ్
- విద్య, ఆర్థిక శాఖల మధ్య సమన్వయలోపమే కారణం

విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):



రెండు నెలల క్రితం బదిలీ అయిన ఉపాధ్యాయుల్లో పలువురికి ఇంతవరకూ జీతాలు అందలేదు. విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి మేరకు కొత్తగా మంజూరుచేసిన పోస్టుల్లోకి వెళ్లినవారు ఉమ్మడి జిల్లాలో సుమారు 1,200 మంది ఉన్నారు. వారి జీతాల బిల్లుల అప్‌లోడ్‌కు అవసరమైన పొజిషన్ ఐడీల ఏర్పాటులో పాఠశాల విద్యా శాఖ, ఆర్థిక శాఖ మధ్య సమన్వయం కొరవడింది. దీంతో జూన్, జూలై జీతాలు అందలేదు. దీనిపై ఉపాధ్యాయులు రెండు నెలల నుంచి ఆందోళన వ్యక్తంచేస్తున్నా విద్యా శాఖ స్పందించడం లేదనే వాదన వినిపిస్తోంది.

జూన్ నెలలో ఉమ్మడి జిల్లాలో సుమారు ఐదు వేల మందిని బదిలీ చేశారు. ఆయా పాఠశాలల్లో ఉన్న పోస్టుల్లోకి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు జీతం విషయంలో ఇబ్బంది లేదు. సుమారు 3,800 మంది టీచర్లకు జీతాలు బట్వాడాలో సమస్యలు లేవు. అయితే గత ప్రభుత్వం అమలుచేసిన జీవో 117 రద్దు తరువాత తీసుకువచ్చిన జీవోల మేరకు పలు రకాల పాఠశాలలు ఏర్పాటుచేసి అక్కడ విద్యార్థుల సంఖ్య మేరకు టీచర్లను నియమించారు. దీనికితోడు కొన్నిచోట్ల అదనపు సెక్షన్లు ఏర్పాటుచేయడంతో అక్కడ కూడా పోస్టులు కేటాయించారు. విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి మేరకు కొన్నిచోట్ల మిగిలిన టీచర్లను అవసరం ఉన్న చోట, కొత్తగా ఏర్పాటుచేసిన పాఠశాలలకు పంపించారు. దీనికి ఆర్థిక శాఖ నుంచి ముందుగా అనుమతి తీసుకోలేదు. అందువల్లే బదిలీపై నియమించిన టీచర్లకు జీతాలు బట్వాడాలో సమస్య ఉత్పన్నమైంది. జూన్ మూడో వారంలో ఈ సమస్య గుర్తించినా ఉన్నతస్థాయి నుంచి ... మిగతా 8వ పేజీలో

బార్‌లా తెరిచేశారు!

నిబంధనలు పాటించని మద్యం షాపుల వ్యాపారులు

- దుకాణాల పక్కనే షెడ్లు, టెంట్ల ఏర్పాటు
- బహిరంగంగా మద్యం సేవిస్తున్న మందుబాబులు
- అటుగా వెళ్లే మహిళలు, బాలలకు తప్పని ఇబ్బందులు
- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు
- పట్టించుకోని ఎక్సైజ్, పోలీసు అధికారులు



అడ్డరోడ్డులోని ఓ మద్యం షాపు పక్కనే ఏర్పాటు చేసిన షెడ్డు, పందిరిలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న దృశ్యం

ఎస్.రాయవరం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి):

మండలంలోని పలు మద్యం దుకాణాల వద్ద చూస్తే ఇవి మద్యం షాపులా?, లేక బార్‌లా? అనే సందేహం కలుగుతుంది. పలు చోట్ల మద్యం షాపుల నిర్వాహకులు షెడ్లు, టెంట్లు ఏర్పాటు చేయడంతో మందుబాబులు బహిరంగంగానే మద్యం తాగుతున్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని ఎస్.రాయవరం రెండు, ధర్మవరం అగ్రహారం ఒకటి, వ్యాపార కేంద్రమైన అడ్డరోడ్డు తిమ్మాపురం పరిధిలో ఒకటి, పెదగుమ్ములూరు పరిధిలో ఒకటి, గుడివాడలో ఒకటి, పెదఉప్పలంలో ఒకటి.. మొత్తం ఏడు మద్యం షాపులు ఉన్నాయి. వాస్తవానికి ప్రభుత్వం పర్మిట్



అడ్డరోడ్డులోని ఓ మద్యం షాపు వద్ద షెడ్డులో మద్యం తాగుతున్న దృశ్యం(ఫైల్)

గదులకు అనుమతి ఇస్తే వాటిలో మద్యం తాగవచ్చు. కానీ మద్యం షాపుల వద్ద బహిరంగంగా మద్యం సేవించడం నిబంధనలకు విరుద్ధం. నిబంధనలను అతిక్రమించే షాపులపై చర్యలు తీసుకునే అధికారం ఎక్సైజ్ పోలీసులకు ఉంది. అలాగే బెల్టు షాపులు నిర్వహించకుండా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవచ్చు. కానీ మండలంలో ఇవేవీ అమలు కావడం లేదు.

షెడ్లు, టెంట్లు ఏర్పాటు చేసి మరీ...

అడ్డరోడ్డు తిమ్మాపురం, పెదగుమ్ములూరు, గుడివాడ, పెదఉప్పలం, ధర్మవరం అగ్రహారం, ఎస్.రాయవరం గ్రామాల్లో ఉన్న ఏడు మద్యం షాపులు ప్రధాన రహదారుల పక్కనే ఉండడంతో వాటి పక్కనే షెడ్లు, టెంట్లు, బడ్డీలను షాపుల నిర్వాహకులు ఏర్పాటు చేశారు. దీంతో మందుబాబులు బహిరంగంగానే మద్యం సేవిస్తున్నారు. దీని వలన అటుగా వెళ్లే మహిళలు, బాలలు ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా అన్ని గ్రామాల్లో బెల్టు షాపులను దర్జాగా నిర్వహిస్తున్నారు. గెడ్డపాలెం గ్రామంలో రూ.4 లక్షలు, గోకులపాడులో రూ.4.7 లక్షలు, పెట్టిగోళ్లపల్లిలో రూ.2.8 లక్షలకు బెల్టు షాపులు నిర్వహించుకునేలా బహిరంగ వేలం పాటలు నిర్వహించినట్టు తెలిసింది. మద్యం షాపుల వ్యాపారులు బెల్టు షాపుల నిర్వాహకులకు సీసాపై రూ.20 పెంచి అమ్మితే, వారు ఎంఆర్‌పీపై రూ.50లు పెంచి మందుబాబులకు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా ... మిగతా 8వ పేజీలో

రిజర్వాయర్ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

తహసీల్దార్ హెచ్చరిక

- ఆక్రమిత భూముల పరిశీలన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



రిజర్వాయర్ భూములను పరిశీలించిన తహసీల్దార్

మాకవరపాలెం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి):

పాపయ్యపాలెం రిజర్వాయర్‌లో భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు పెడతామని తహసీల్దార్ జి.వెంకటరమణ హెచ్చరించారు. 'పాపయ్యపాలెం జలాశయంలో 30 ఎకరాల భూమి కబ్జా' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో శనివారం తహశీల్దార్‌తో పాటు పోలీసు సిబ్బంది, రిజర్వాయర్ కమిటీ చైర్మన్, టీడీపీ నాయకులు రిజర్వాయర్ వద్దకు చేరుకున్నారు. రిజర్వాయర్‌కు సంబంధించిన భూమి ఎంత ఉంది?, దీనికి హద్దులు ఎక్కడ ఉన్నాయి? అనే దానిని పరిశీలించారు. రిజర్వాయర్ భూములను ఆక్రమించిన రైతుల పేర్లు నమోదు చేయాలని రెవెన్యూ సిబ్బందిని తహశీల్దార్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపయ్యపాలెం రిజర్వాయర్ భూములు ఆక్రమణకు గురికావడం నిజమేనన్నారు. ఆక్రమణదారులు వెంటనే ఖాళీ చేయాలని, లేకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోమవారం నుంచి రిజర్వాయర్ భూములు సర్వే చేసి ... మిగతా 8వ పేజీలో



చీడికాడ మండలం కోనాం గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు బండారు, సుందరపు, కేఎస్ఎన్ఎస్ రాజు, కలెక్టర్ విజయకృష్ణన్, విద్యార్థులు

ఉత్సాహంగా ఆదివాసీ దినోత్సవం

జిల్లాలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. చీడికాడ మండలం కోనాం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయ్‌కుమార్, కేఎస్ఎన్ఎస్ రాజు, కలెక్టర్ విజయకృష్ణన్, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు థింసా నృత్యంతో అలరించారు. - చీడికాడ/ఆంధ్రజ్యోతి

ఖైదీలకు రాఖీ కట్టిన హోంమంత్రి అనిత

రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్రహోం శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం కేంద్ర కారాగారానికి వెళ్లి ఖైదీలతోపాటు జైలు సిబ్బందికి రాఖీలు కట్టారు. 30 మంది ఖైదీలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. యువత మంచిచెడులు తెలుసుకుని ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. వచ్చే రాఖీపండుగను ఇంట్లో కుటుంబసభ్యులతో కలిసి జరుపుకునే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు. జైలులోని అధికారులు, సిబ్బందికి కూడా రాఖీలు కట్టి సోదరభావాన్ని పంచుకున్నారు.

- విశాఖపట్నం/ఆంధ్రజ్యోతి



కేంద్రకారాగారంలో ఖైదీలు, సిబ్బందికి రాఖీ కడుతున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత

డంపింగ్ యార్డుగా తాండవ నది



సత్యవరం సమీపంలో తాండవ నది బ్రిడ్జి వద్ద వేసిన మట్టి

పాయకరావుపేట రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సత్యవరం సమీపంలో బ్రిడ్జి వద్ద తాండవ నదిని డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారు. సత్యవరం నుంచి పెదరాంభద్రపురం వెళ్లే రోడ్డులో మట్టి కుప్పలు, చెత్తను వేసి గెడ్డ కాలువను కప్పేస్తున్నారు. రోడ్డు పక్క ఖాళీ స్థలంలో చెత్త, మట్టిని వేస్తుండడంతో పెదరాంభద్రపురం గ్రామస్థులు, రైతులు అభ్యంతరం చెబుతున్నారు. మండలంలోని కేశవరం సమీపంలోని కంపెనీకి చెందిన ట్రాక్టర్లతో వివిధ గ్రామాలలోని పారిశుధ్య పనులు చేపట్టిన చెత్త, చెదారాలను, కాలువల పూడికను సత్యవరం సమీపంలోని తాండవ నదిలోనూ, రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో వేస్తున్నారు. తర్వాత ఎక్స్‌కవేటర్‌తో చదును చేస్తుండగా పెదరాంభద్రపురం గ్రామస్థులు, రైతులు అడ్డుకున్నారు. తాండవ నదిలో చెత్తా, చెదారాలతో కప్పుకుంటూ పోతే వరదలు, తుఫాన్ సమయాలలో నది ఉధృతంగా ప్రవహించినపుడు నీరు గ్రామంలోకి వచ్చి ముంపు ఏర్పడే ప్రమాదం ఉందని సత్యవరం గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గెడ్డ కాలువను కప్పేయడం వలన వర్షాకాలంలో పొలాలు మునిగిపోయి తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాండవ నది సమీపంలో మట్టి, చెత్తా, చెదారాలు వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



పెదరాంభద్రపురం వెళ్లే రోడ్డులో రోడ్డు పక్కన మట్టి కుప్పలు, కొబ్బరిబొండాలు



ఉమ్మలాడ శ్రీదేవితల్లి సన్నిధిలో మాజీ మంత్రి, శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

శ్రీదేవితల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు

మాజీ మంత్రి బొత్స, ఎమ్మెల్యే విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే కన్నబాబు పూజలు

మునగపాక, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో పునఃనిర్మాణం జరిగిన ఆలయంలో ప్రతిష్ఠించిన శ్రీదేవితల్లి అమ్మవారిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, మాజీమంత్రి, శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే యూవీ.రమణమూర్తిరాజు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకున్నారు. కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మొల్లేటి కృష్ణవేణి, నారాయణరావు, శంకర్, వైసీపీ మండల అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చింనాయుడు, పల్లె అప్పలనాయుడు, జనసేన మండల అధ్యక్షుడు టెక్కలి పరశరాం, మొల్లేటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీదేవితల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయకుమార్

ప్రారంభమైన అంతరాష్ట్ర ఖోఖో పోటీలు



హోరాహోరీగా సాగుతున్న ఖోఖో పోటీలు

పాయకరావుపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థల్లో సీబీఎస్ఈ క్లస్టర్-7 అంతరాష్ట్ర ఖోఖో పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. అండర్-14, 17, 19 బాలురు, బాలికల విభాగాల్లో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ పోటీల్లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి రెండు వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారని విద్యా సంస్థల సంయుక్తకార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్.మూర్తి, వైఎస్ ప్రిన్సిపాల్ అపర్ణ, సీబీఎస్ఈ అబ్జర్వర్, ఖోఖో ఫెడరేషన్ కార్యదర్శి సీహెచ్ఎల్ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజు విజేతలు వీరే..

అండర్-17 బాలికల విభాగంలో శ్రీసుధా ఇంగ్లీషు మీడియం స్కూల్ (కర్నూలు) జట్టుపై సుప్రభాత స్కూల్(నాచారం) విజయం సాధించింది. అదేవిధంగా భారతీయ విద్యా భవన్ (రాజమహేంద్రవరం) జట్టుపై శాంతినికేతన్ విద్యాలయ (బొమ్మూర్సిపేట) విజయం సాధించింది. అండర్-19 బాలికల విభాగంలో జరిగిన పేస్ స్కూల్ (హైదరాబాద్) జట్టుపై సిస్టర్ నివేదితా స్కూల్(హైదరాబాద్) విజయం సాధించింది. డాక్టర్ ఎల్‌వీ.ప్రసాద్ స్కూల్(గుంటూరు) జట్టుపై సీఆర్.రెడ్డి పబ్లిక్ స్కూల్(ఏలూరు) విజయం సాధించింది. అదేవిధంగా పల్లవి మోడల్ స్కూల్(ఆల్వార్ సిటి) జట్టుపై వరిటాస్ సైనిక్ స్కూల్ (తిరుపతి) గెలుపొందింది. అండర్-19 బాలుర విభాగంలో ఎస్‌వీకేఎం.స్కూల్(జడ్చెర్ల) జట్టుపై ఎకార్డ్ స్కూల్ (తిరుపతి) విజయం సాధించింది. అండర్-17 బాలుర విభాగంలో విష్ణు స్కూల్ (కొవ్వాడ) జట్టుపై శాంతినికేతన్ విద్యాలయ (బొమ్మూర్సిపేట), స్కాలర్స్ ఇంటర్నేషనల్ స్కూల్ (హైదరాబాద్) జట్టుపై సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ (బోడుప్పల్) గెలుపొందింది. ఇక అండర్-14 బాలుర విభాగంలో గీతాశ్రీ హైస్కూల్(జడ్చెర్ల) జట్టుపై హీల్ స్కూల్(నర్సింగపాలెం), వెస్ట్ బెర్రీ స్కూల్(తెనాలి) జట్టుపై శ్రీస్వామి నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్(విజయవాడ), భారతి విద్యా భవన్(రాజమహేంద్రవరం) జట్టుపై పార్ప్యూన్ బటర్‌ఫ్లై స్కూల్(రంగారెడ్డి) విజయం సాధించింది.

13న దేవరాపల్లిలో జాబ్‌మేళా

దేవరాపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 13న జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే బండారు.సత్యనారాయణమూర్తి క్యాంపు కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. 11 కంపెనీలు పాల్గొంటున్నాయని స్కిల్‌డెవలప్‌మెంటు శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది.

బంధాలను గుర్తు చేసేది రాఖీ పండుగ



గవర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్‌కు రాఖీ కడుతున్న ఓం శాంతి శ్యామల



ఎలమంచిలిలో తులసీ ఘాట్ వద్ద విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్‌కు రాఖీ కడుతున్నసోదరి చైర్‌పర్సన్ రమాకుమారి

మునగపాక, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమకు ప్రతీకగా రాఖీ పౌర్ణమి పండుగను శనివారం జరుపుకున్నారు. అన్నాతమ్ముళ్లకు తిలకం దిద్ది రక్షాబంధంగా రాఖీలను అక్కా చెల్లెళ్లు కట్టారు. పరస్పరం మిఠాయిలను తినిపించుకుని ఆత్మీయతను చాటుకున్నారు. స్థానిక ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, నాగులాపల్లి చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు జరిగాయి. స్థానిక ఓం శాంతి మందిరం నిర్వాహకురాలు శ్యామల గ్రామంలో గవర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామిసత్యనారాయణతో పాటు పలువురి ప్రముఖుల ఇళ్లకు వెళ్లి రాఖీ కట్టారు.

ఎలమంచిలిలో..

ఎలమంచిలిలో రాఖీ పౌర్ణమిని ఆనందోత్సాహాలు నడుమ శనివారం జరుపుకున్నారు. సోదరభావానికి ప్రతీకగా నిలిచేలా రాఖీ వేడుకను వాడవాడలా చేసుకున్నారు. పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో రాఖీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్‌కు ఆయన సోదరి మునిసిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి రాఖీని కట్టి స్వీట్లు తినిపించారు. అదే విధంగా పట్టణంలో చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాఖీ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

నక్కపల్లిలో..

మండలంలోని అనేక గ్రామాల్లో పిల్లల నుంచి పెద్దల వరకూ శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అక్కా,చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీస్సులు పొందారు. ఇంటింటా పిల్లలు రక్షా బంధన్ వేడుకలను జరుపుకున్నారు. అనేక గ్రామాల్లో రాఖీ అమ్మకాలు కూడా ఈ సంవత్సరం ఎక్కువగానే జరిగాయి.

గోశాల నిర్వహణపై విచారణ జరిపించాలి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన వీహెచ్‌పీ ప్రతినిధులు
- ఎస్.రాయవరంలో ర్యాలీ, మానవహారం



ఎస్.రాయవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

ఎస్.రాయవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెనుగొల్లు గోశాల నిర్వహణపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి రామాల శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఎస్.రాయవరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడి గోమాతలను రక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ పెనుగొల్లు గోరక్షణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిన సామాజిక కార్యకర్త నూకరాజుపై దాడి చేయడం బాధాకరమన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని పోలీసులను కోరారు. అంతకుముందు శివ నాగేశ్వరరావు ఆర్‌ఎస్‌ఎస్, హిందూ సంఘాలకు చెందిన పలువురితో కలిసి పెనుగొల్లులోని గోశాలను పరిశీలించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌కు వెళ్లి పెనుగొల్లు గోశాల నిర్వహణపై విచారణ జరిపి న్యాయం చేయాలని సీఐ రామకృష్ణ, ఎస్ఐ విశీషణరావులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ మాట్లాడుతూ గోశాల సమస్యపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సామాజిక కార్యకర్త నూకరాజుపై జరిగిన దాడి కేసు విచారణ జరుగుతుందని, ఇప్పటికే ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త సిద్దాబత్తుల చిట్టిబాబు, బీజేపీ నక్కపల్లి మండల నాయకుడు పొల్నాటి నానాజీ, సామాజిక కార్యకర్తలు పోలినాటి వీరబాబు, కోన బాబూరావు, కోడ బంగార్రాజు, కనగళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

పాములతో జాగ్రత్త..

- మొదలైన ఖరీఫ్ పొలం పనులు
- ఆదమరిస్తే చాలా ప్రమాదం
- పెరుగుతున్న పాముకాటు బాధితులు



అప్పలరాజును కరచి, కాలుకు చుట్టేసిన పాము

నక్కపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పాము.. ఈ పేరు చెప్పగానే పిల్లల నుంచి పెద్దల వరకూ వెన్నులో వణుకు మొదలవుతోంది. వర్షాకాలంలో పల్లె ప్రాంతాల్లో ఖరీఫ్ పొలం పనులు ప్రారంభమయ్యాయి. సాధారణంగా పొలం పనులు ఎక్కువగా వున్నప్పుడే పాముల సంచారం కూడా ఎక్కువగా వుంటుంది. పంట పొలాలకు నీరు పెట్టేందుకు రైతన్నలు రాత్రి వేళల్లో విద్యుత్ మోటార్లు వేసేందుకు వెళుతుంటారు. ఒక్కోసారి పాము కరచినట్టు గుర్తించిన వెంటనే చాలా మందిలో ఆందోళన, గుండెదడ మొదలవుతుంది. విషపురుగు కానప్పటికీ ప్రాణభయంతో వణికిపోతుంటారు. ఇటీవల కాలంలో పాముకాట్లకు గురైన బాధితుల సంఖ్య ఎక్కువగా కనబడుతోంది. ఎస్.రాయవరం, నక్కపల్లి మండలాల్లో వారానికి నలుగురైదుగురు పాము కాట్లకు గురై నక్కపల్లి సీహెచ్‌సీలో చేరి చికిత్స పొందుతున్నారు. మన ప్రాంతంలో సంచరించే పాముల్లో నాగు, తాచు, కట్ల పాములు అత్యంత ప్రమాదకరమని చెప్పాలి.

రెండో తరగతి బాలుడికి పాముకాటు

నక్కపల్లి మండలం మనబాలవానిపాలెం గ్రామానికి చెందిన రెండో తరగతి బాలుడు రిషి ఈ



పాముకాటుకు గురైన రెండో తరగతి విద్యార్థి రిషి



పాముకాటుకు గురైన గింజాల అప్పలరాజు

నెల 8వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన కొద్ది నిమిషాల్లో పాము కరచింది. పాము కాలుపై కరవడాన్ని గుర్తించిన బాలుడు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే నక్కపల్లి ఆస్పత్రికి తీసుకువచ్చారు. సకాలంలో ఏఎస్‌వీ వ్యాక్సిన్ వేయడంతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. శుక్రవారం నాడే జానకయ్యపేటకు చెందిన గింజాల అప్పలరాజు పొలంలో పనిచేస్తుండగా పాము కరచింది. చూసేలోపు పాము కాలుకు చుట్టేసింది. దానిని వదిలించుకోవడానికి చాలా ప్రయత్నించి, కర్రతో కొట్టే ప్రయత్నం చేసేలోపు, మరోకాలుకు చుట్టుకుపోయింది. స్థానికులు వచ్చి అతనిని పాము చెర నుంచి విడిపించి నక్కపల్లి ఆస్పత్రిలో చేర్చారు. ప్రస్తుతం వైద్యసేవలు అందడంతో అతను కోలుకున్నారు. ఇలా తరచూ సగటున వారానికి నలుగురైదుగురు పాము కాటు నక్కపల్లి ఆస్పత్రికి వస్తున్నారు.

పొలంలోకి వెళ్లే వారు ఏం చేయాలంటే..

- పాముకాట్లకు గురైన వారిలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతానికి చెందిన వారే వుంటారు.
- రాత్రి వేళల్లో పొలంలోకి వెళ్లే రైతులు టార్చిలైటును తప్పనిసరిగా తీసుకెళ్లాలి.
- కాళ్లకు షూస్ ధరించాలి.
- చేతి కర్ర చప్పుడు చేస్తూ నడవాలి.
- కప్పలు, ఎలుకలున్న చోట పాములు ఎక్కువ సంచరిస్తుంటాయి.
- ఇంటి పరిసరాలను కూడా శుభ్రంగా వుంచుకోవాలి.
- రోడ్డుపక్కన రాత్రి వేళల్లో పిచ్చాపాటిగా నిలబడి మాట్లాడుకునేవారు ఒకసారి నేల పరిసరాలను గమనించుకోవాలి.

సిద్ధంగా ఏఎస్‌వీ వ్యాక్సిన్లు

డాక్టర్ శిరీషా, సూపరింటెండెంట్ సీహెచ్‌సీ, నక్కపల్లి



పాము కాట్లకు గురైన వారు తరచూ ఆస్పత్రికి వస్తున్నారు. పాము కాటుకు గురైన వారెవరినైనా సకాలంలో ఆస్పత్రికి తీసుకువస్తే వారి ప్రాణాలను కాపాడువచ్చును. అంతేతప్ప సొంత వైద్యం, నాటు వైద్యం చేయకూడదు. పాము కాటుకు గురైన వారు ఆందోళన చెందకుండా ధైర్యం చెప్పాలి. నక్కపల్లి సీహెచ్‌సీలో ఎల్లవేళలా పాముకాట్ల నుంచి రక్షించే యాంటీ స్నేక్ వీనం (ఏఎస్‌వీ) వ్యాక్సిన్లు సిద్ధంగా వున్నాయి.

కోటవురట్లలో భారీ వర్షం



కోటవురట్లలో శుక్రవారం అర్ధరాత్రి కురుస్తున్న వర్షం

కోటవురట్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):మండలంలో శుక్రవారం అర్ధరాత్రి రెండుగంటల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. దీంతో కోటవురట్ల, కైలాసపట్నం, లింగాపురం, అన్నవరం గ్రామాల్లో రోడ్లు జలమయమయ్యాయి. శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా మెయిన్ రోడ్డుపై మరింతగా వర్షపు నీరు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ వర్షం వరినాట్లుకు మేలు చేస్తుందని రైతులు అంటున్నారు. తెల్లవారుజామున వర్షం ఆగిపోవడంతో రైతులంతా ఊపిరి పీల్చుకున్నారు. శనివారం అన్నవరం, యండపల్లి, కైలాసపట్నంల్లో రైతులు వరి నాట్లు వేసేందుకు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

సాంకేతికత అందిపుచ్చుకుంటేనే ఉపాధి

- బ్రాండిక్స్ కంట్రీ హెడ్ జనరల్ ఉదయ పరేరా



బ్రోచర్స్‌ను ఆవిష్కరిస్తున్న బ్రాండిక్స్ కంట్రీ హెడ్ జనరల్ ఉదయ పరేరా, తదితరులు

అచ్యుతాపురం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే ఉద్యోగావకాశాలు లభిస్తాయని బ్రాండిక్స్ కంట్రీ హెడ్ జనరల్ ఉదయ పరేరా అన్నారు. బ్రాండిక్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లల కోసం శనివారం బ్రాండిక్స్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికంగా యువత ముందుకు వెళ్లాలన్నారు. మై భారత్ (ఎన్‌వైకే) డిప్యూటీ డైరెక్టర్ జి మహేశ్వరరావు యువత కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఢిల్లీ ఎన్‌యుజి-ఐ చైర్మన్ ఎ.నాగేశ్వరరావు జిల్లాలో పర్యాటక, ఆధ్యాత్మిక, వ్యాపార, పారిశ్రామిక రంగాలతో పాటు ఈప్రాంతంలో గల ప్రముఖుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మారిటైమ్ యూనివర్సిటీ గెస్ట్ ఫ్యాకల్టీ జోగారావు, హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ రఘురామ రాజు, డీజెడ్ఎం డాక్టర్ షేక్ సహజీద్ తెలిపారు. అనంతరం యువతీ యువకులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

వినాయక మందిరం ప్రారంభం



స్వామివారిని దర్శించుకుంటున్న నాయకులు

నక్కపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తమ్మయ్యపేటలో నూతనంగా నిర్మించిన వినాయక మందిరాన్ని శనివారం గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఉదయం ప్రత్యేక పూజలు, లక్ష్మీగణపతి హోమం చేశారు. అనంతరం ఆలయంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. స్వామివారిని టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకున్నారు.

ఘనంగా మహాదేవుని విగ్రహ ప్రతిష్ఠ



రుద్రభూమిలో మహాదేవుడు విగ్రహాన్ని ప్రతిష్ఠించిన దృశ్యం

అచ్యుతాపురం రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.జగన్నాథపురంలోని రుద్రభూమిలో శనివారం మహాదేవుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మంగాల పెదకన్నయ్య జ్ఞాపకార్థం వారి మనవలు జర్రిపోతుల బ్రదర్స్, జగదీష్, రమేష్, మదుభావులు సొంత నిధులతో మహాదేవుని విగ్రహాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీసీల ఆత్మగౌరవం నిలబెట్టడమే టీడీపీ లక్ష్యం

- రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీను

మునగపాక, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా వారి ఆత్మగౌరవాన్ని తెలుగుదేశం పార్టీ నిలబెట్టిందని గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. చేనేత, నాయీ బ్రాహ్మణ, కల్లుగీత, స్వర్ణకారులను ఆదుకోవడం కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. రాజకీయ రంగంలో కూడా గుర్తింపునిస్తున్నారని తెలిపారు.

శక్తి యాప్‌పై పట్టణ పోలీసులు అవగాహన



బస్టాండ్‌లో శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న పట్టణ ఎస్ఐ సావిత్రి

ఎలమంచిలి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మహిళల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్‌పై పట్టణ ఎస్ఐ సావిత్రి ప్రజలకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రయాణికులు రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్, రద్దీగా ఉన్న ప్రదేశాల్లో శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తూ సెల్‌ఫోన్‌లలో శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించారు. ప్రధానంగా మహిళలు ఈ యాప్‌ను తమ సెల్‌ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకుంటే ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులలోనైనా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

చినుకు పడితే చెరువే..!

- నూకాంబిక ఆలయ మార్గం చిత్తడి
- పాదచారులు, వాహన చోదకుల అగచాట్లు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రలోనే ప్రఖ్యాతి గాంచిన నూకాంబిక అమ్మవారి ఆలయ మార్గం చినుకు పడితే చెరువవుతోంది. రహదారి చిత్తడై ప్రయాణం దుర్భరంగా మారుతోంది. దీంతో వాహన చోదకులు, పాదచారులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది.

ఈ రహదారి పల్లంగా ఉండడంతో పాటు కాలువలు కూడా చిన్నవి కావడంతో ఏమాత్రం వర్షం కురిసినా నీరు నిలిచిపోతున్నది. దీనికితోడు రోడ్డుకు ఆనుకొని ఇరుపక్కల ఉన్న డ్రైనేజీలోని నీరంతా రోడ్డుపైకి వచ్చి వర్షపు నీటిలో కలిసిపోతుంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు, భక్తులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. శనివారం శుభ కార్యాలు కూడా ఎక్కువగా ఉండడంతో ఈ మార్గంలో జనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఈ మార్గంలో ఫంక్షన్ హాల్స్ ఉండడంతో శుభకార్యాలకు హాజరయ్యే వారు ఈ మురికి నీటిని దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పలువురు మహిళలు అటుగా వెళ్లే వాహన చోదకులను ఆపి రోడ్డు దాటి ఫంక్షన్ హాళ్లను చేరుకున్నారు. మరికొందరైతే నీరు తక్కువగా ఉన్న మార్గం మీదుగా రాకపోకలు సాగించారు. ప్రతీసారి వర్షం పడినప్పుడల్లా ఇదే పరిస్థితి నెలకొంటుంది. గత కమిషనర్ ఈ మార్గంలో రోడ్డుతో పాటు డ్రైనేజీలు అభివృద్ధిపరచాలని ఇంజినీరింగ్ అధికారులకు, పారిశుధ్య విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆదివారం రోజుల్లో ఈ మార్గంలో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి అనేక మంది భక్తులు అమ్మవారి ఆలయానికి ఇదే మార్గంలో వస్తుంటారు. పలు సందర్భాల్లో భక్తులు కూడా ఈ దుర్భర పరిస్థితితో ఇబ్బందులు పడక తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి వర్షం కురిసినా లేక సాధారణ రోజుల్లో ఈ మార్గంలో నీరు రోడ్డుపె నిలిచిపోకుండా ఉండేందుకు తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, వాహన చోదకులు కోరుతున్నారు.



కాలువలోని నీరు రోడ్డుపైకి వస్తున్న దృశ్యం



ఇండోర్ స్టేడియం సమీపంలో రోడ్డుపై నిలిచిపోయిన వర్షం నీరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

14న 'అన్నదాత సుఖీభవ' రైతు యాత్ర

- ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రైతులను ఆర్థికంగా ఆదుకొనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం రైతు యాత్ర ఈ నెల 14న అనకాపల్లి పట్టణంలో నిర్వహిస్తామని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో శనివారం నియోజకవర్గ కూటమి నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం ఎంతో గొప్పదన్నారు. అన్నదాత సుఖీభవ రైతు యాత్ర కార్యక్రమంలో రైతు సోదరులంతా పాల్గొని జయప్రదం చేయాలని, ఇందుకోసం కూటమి నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో అర్బన్ ఫైనాన్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, టీడీపీ సీనియర్ నాయకుడు మాదంశెట్టి నీలబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన డీసీఎంఎస్ ఛైర్మన్ బాలాజీ

అనకాపల్లి టౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం వంజంగి గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉమ్మడి విశాఖ జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ మర్యాదపూర్వకంగా కలిశారు. హెలిప్యాడ్ వద్ద చంద్రబాబుకు గులాబీ పువ్వులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సీఎంతో పాటు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న బాలాజీ

భక్తిశ్రద్ధలతో కామాక్షి ఏకాంబరేశ్వర్ల కల్యాణం



దంపతులతో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గవరపాలెం నిదానందొడ్డిలోని కామాక్షిదేవి ఆలయంలో శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా శనివారం కామాక్షి ఏకాంబరేశ్వర్ల కల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కల్యాణం పొన్నాడ వెంకట సత్య నరసింహాచారి, వెంకటరత్నం, వేణు దంపతులతో నిర్వహించారు. అనంతరం దంపతులతో సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. భక్తుల సహకారంతో భారీ అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు పొన్నాడ వెంకట సత్య నరసింహాచారి, ప్రధాన కార్యదర్శి యండపల్లి మోహన్, కోశాధికారి కిలాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు స్టేషన్ రోడ్డు అభివృద్ధి పనులు



రోడ్డు నిర్మాణ పనులకు పూజలు చేసిన కార్పొరేటర్ చినతల్లి, నాయకులు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సుమారు రెండేళ్లుగా ఎదురుచూస్తున్న స్టేషన్ రోడ్డు (పెరుగుబజార్ రోడ్డు) అభివృద్ధి పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. శనివారం పెరుగుబజార్ జంక్షన్ వద్ద ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి, కూటమి నాయకులు పూజా కార్యక్రమాలు చేసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఎక్సవేటర్‌తో ముందుగా అధికారులు రోడ్డును చదును చేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాదంశెట్టి నీలబాబు, చేబ్రోలు దుర్గాప్రసాద్, పీలా నాగశ్రీను, మంగా ఈశ్వర్, దూలం గోపి, కోట్ని రాంబాబు, తలారి లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్టీ కాలనీలో కంటి వైద్య శిబిరం



వైద్య శిబిరంలో నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

కొత్తూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి మండలంలోని పిసినికాడ పంచాయతీ బీఆర్టీ కాలనీలో శనివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. వివి ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు వైద్యులు కంటి పరీక్షలు చేశారు. అలాగే వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అదే విధంగా శ్రీశక్తి మెడికల్ హెల్త్ కేర్ కేంద్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం రత్నాకర్‌ను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు ప్రకాశరావు, గిరిజా, రాణి, పాలమరశెట్టి నూకరాజు, సోమేశ్వరరావు, నాగేశ్వరరావు, వెంకట్రావు, శివాజీ పాల్గొన్నారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

- ఎమ్మెల్యే కొణతాలకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో రాఖీ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. సోదర, సోదరీమణులు ఆప్యాయత, అనురాగాల మధ్య ఉత్సాహంగా కార్యక్రమం జరిగింది. ఉదయమే పూజలు చేసి అన్నదమ్ముల ఇళ్లకు వెళ్లిన అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి ఆశీర్వాదాలు పొందారు. దూర ప్రాంతాల్లో ఉన్నవారు సైతం అన్నదమ్ముల ఇళ్లకు వచ్చి రాఖీ కట్టి ఆప్యాయతను చాటుకున్నారు. అలాగే గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర నివాసానికి వచ్చిన అనకాపల్లి బ్రాంచి ఓం శాంతి అక్కాచెల్లెమ్మలు సురేంద్రకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మకుమారీ సిస్టర్స్ విజయ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్‌కు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు వాట్సాప్ ద్వారా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తూరు: జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణలకు బ్రహ్మకుమారీస్ సభ్యులు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వారికి మిఠాయిలు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీస్ సభ్యులు



మళ్ల సురేంద్ర, దాడి రత్నాకర్‌కు రాఖీలు కడుతున్న బ్రహ్మకుమారీలు

అనకాపల్లి మండలంలో...

అనకాపల్లి రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. అన్నదమ్ములకు సోదరీమణులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. దీంతో సోదర, సోదరీమణుల హడావుడితో గ్రామాలు కళకళలాడాయి. కొంతమంది అత్తింటి నుంచి పుట్టింటికి వచ్చి తమ సోదరులకు రాఖీలు కట్టారు. అనంతరం సోదరులు తమ సోదరీమణులకు కానుకలు అందజేశారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీనివాసుడు

కశింకోట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం మూడో వారం పురస్కరించుకొని శనివారం కశింకోట వేంకటేశ్వర ధ్యాన మందిరంలో వేంకటేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు రేజేటి శ్రీరామ చరణాచార్యులు తెల్లవారుజామున సుప్రభాతసేవ, అర్చన, ప్రత్యేకమైన పూలతో అలంకరణ, అభిషేకాలు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం ఆలయం వద్ద పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వర స్వామి నామాలతో పారాయణం చేశారు.



వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన శ్రీనివాసుడు

అనకాపల్లిలో వర్షం



అనకాపల్లిలో కురుస్తున్న వర్షం

అనకాపల్లి టౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం మధ్యాహ్నం ఓ మాదిరిగా వర్షం కురిసింది. 12 గంటల వరకు ఎండ తీవ్రత ఉన్నప్పటికీ, తరువాత ఆకాశంలో భారీగా మబ్బులు కమ్ముకొని వాన పడింది. మధ్యాహ్నం భోజన సమయంలో వర్షం కురియడం వల్ల పలువురు ఇబ్బందులు పడ్డారు. అంతలోనే ఎండ కాని మరికొంత సేపటికి ఆకాశంలో మబ్బులు చోటు చేసుకొని చిన్నపాటి జల్లులు కురవడంతో వాతావరణం చల్లబడింది. వర్షం కారణంగా పలు రహదారుల్లో నీరు నిలిచిపోవడంతో రాకపోకలు కోసం పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు.

కూటమి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

- మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు

తుమ్మపాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో పెట్టుబడుల పరంపర కొనసాగుతున్నదని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు పేర్కొన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంపై విశ్వాసంతో పారిశ్రామికవేత్తలు ఒక్కొక్కరుగా వచ్చి ఇప్పటికే తొమ్మిది లక్షల 68 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టారన్నారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న నగరాలు టాప్ టెన్‌లో విశాఖపట్నం, విజయవాడ, ఉండడం హర్షణీయమన్నారు. ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు బాటలు పడుతున్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పారిశ్రామికవేత్తలను బెదిరించి తరిమికొట్టారన్నారు. పారిశ్రామికవేత్తల పై కేసులు పెడతామని వేధించడంతో వారు వెనుతిరిగారన్నారు. అయితే చంద్రబాబునాయుడు ఏడాది పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతున్నదని బుద్ద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోడి వెంకట్రావు, కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్, శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బుద్ద నాగజగదీశ్వరరావు

మదర్ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం

సబ్బవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మదర్ చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయమని వీకేపీసీపీఐఆర్ మాజీ ఛైర్మన్ చొక్కాకుల వెంకటరావు అన్నారు. శనివారం జరిగిన ట్రస్టు 11వ వార్షికోత్సవంలో ఆయన మాట్లాడుతూ మాతృమూర్తి పేరున ట్రస్టు ఏర్పాటుచేసి సేవలు అందిస్తున్న ఛైర్మన్ గంగరాజు అభినందనీయుడన్నారు. కరోనా సమయంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ సేవలు అందించడం సామాన్యం కాదన్నారు. టీడీపీ సీనియర్ నేత, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు భరణికాన బాబూరావు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా గంగరాజు నిర్విరామంగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం సుమారు నిరుపేద మహిళలకు చీరలు, ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యుడు బైలపూడి దేముడుబాబు, మానవ హక్కుల రాష్ట్ర కార్యదర్శి పల్ల తాతారావు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణ పూర్తిచేసిన మహిళలకు ధ్రువపత్రాలు అందిస్తున్న దృశ్యం

ప్రారంభించారు.. వదిలేశారు!

- నిరుపయోగంగా పరవాడ సచివాలయ భవనం
- అక్కరకురాని రూ.35 లక్షల వ్యయం

పరవాడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మేజర్ పంచాయతీ పరవాడ సంతబయలు వద్ద నూతనంగా నిర్మించిన సచివాలయం-1 భవనం నిరుపయోగంగా దర్శనమిస్తున్నది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.35 లక్షల వ్యయంతో ఈ భవన నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తిచేసి 2024 సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజులు ముందు అప్పటి ప్రజా ప్రతినిధులు హడావుడిగా ప్రారంభించేశారు. సుమారు 17 నెలలుగా భవనం మూతపడి ఉంది. ఇప్పటికీ పంచాయతీ భవనంలోనే సచివాలయం సేవలను అందిస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాన్ని నిరూపంగా విడిచిపెట్టడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న పరవాడ సచివాలయం-1 భవనం

తుప్పలతో తిప్పలు!

- ప్రమాదకరంగా వాడచీపురుపల్లి రహదారి
- ముళ్ల పొదలు తొలగించాలని వేడుకోలు



రహదారి ఆనుకొని ఉన్న ముళ్ల పొదలు

పరవాడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కలపాక నుంచి ఉప్పుగల్లీలు దళాయిపాలెం మీదుగా వాడచీపురుపల్లికి వెళ్లే ప్రధాన రహదారి ముళ్లపొదలతో దర్శనమిస్తున్నది. రహదారికిరువైపులా ఏపుగా తుప్పలు పెరిగిపోవడంతో రాకపోకలు సాగించే వాహన చోదకులు తిప్పలు పడుతున్నారు. ఈ రహదారి దళాయిపాలెం కలపాక, హిందూజా పవర్‌ప్లాంట్‌కు వెళ్లే వాహనాలతో రద్దీగా ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ముఖ్యంగా రహదారిలోని పలు మలుపుల వద్ద ముళ్లపొదలు రహదారికి సగం ఆవరించి ఉండడంతో వాహనాలు తప్పించే క్రమంలో రహదారి అంచులు దిగాల్సి వస్తుంది. ఈ క్రమంలో ద్విచక్ర వాహనాలు బోల్తాపడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలని వాహన చోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు.

అన్నదాత సుఖీభవ మంజూరుచేయరూ...



అనకాపల్లిలో ఎమ్మెల్యే సమస్యలు వివరిస్తున్న దృశ్యం

కశింకోట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఇనాం భూముల్లో సాగు చేస్తున్న రైతులకు అన్నదాత సుఖీభవ మంజూరు చేయాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు శనివారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం మంజూరు చేసే సాయంతోనే పంటలను సాగు చేసుకుంటున్నామని, సాయం నిలిపివేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుమని రైతులు వాపోయారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే ఈ విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

దత్తసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొత్తూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామ దత్తసాయి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. పౌర్ణమిని పురస్కరించుకొని శారదానది ఒడ్డున ఉన్న దత్తాత్రేయ స్వామికి, షిరిడిసాయిబాబాలకు విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వివాహిత అదృశ్యమైన సంఘటనపై శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ ఎస్.భాస్కరరావు తెలిపారు. అనకాపల్లి వుప్పలవారివీధిలో నివాసం ఉంటున్న వివాహిత ఈ నెల 6న భర్తతో గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయినట్టు చెప్పారు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో విశాఖపట్నం నగర పరిధిలోని కూర్మన్నపాలెంకు చెందిన అన్న జక్కంపూడి వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు.

మోదకొండమ్మను దర్శించిన ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ



ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ నాయక్‌కు అమ్మవారి చిత్రపటాన్ని ఇస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

పాడేరురూరల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరు మండలంలో శనివారం నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం.ఎం.నాయక్ ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దేవత మోదకొండమ్మను దర్శించుకున్నారు. అమ్మవారికి పూజలు చేపట్టారు. సెక్రటరీ నాయక్‌ను ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లో కోటిబాబు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా సాలువతో ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

వర్షంతో హుకుంపేట సంతలో ఇక్కట్లు

హుకుంపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో స్థానిక సంతకు వచ్చిన వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారురు. వి క్రయానికి తీసుకువచ్చిన వస్తువులు తడిసిపోవడంతో నష్టపోయినట్లు పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. సంత ప్రాంగణం చిత్తడి మారడంతో రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొన్నారు. వరద నీరు రోడ్డు, డ్రైనేజీల్లో ప్రవహించింది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా వర్షం పడింది. సంతలో షెడ్ల నిర్మాణాలు చేపట్టాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు.

'నిరుత్సాహ పరిచిన సీఎం పర్యటన'

పాడేరురూరల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు నిరాశపరిచారని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స అన్నారు. ఆదివాసీలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్, ఉపాధ్యాయ పోస్టులపై ముఖ్యమంత్రి నిర్దిష్ట హామీ ఇవ్వకుండా దాటివేసినట్టు ఆయన విమర్శించారు. దీని వల్ల గిరిజన డీఎస్సీ అభ్యర్థులకు, నిరుద్యోగ యువతకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ఇకనైనా శత శాతం రిజర్వేషన్‌పై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

చంద్రబాబుతోనే గిరిజన బతుకుల్లో వెలుగు

- గిరిజన చట్టాలు, హక్కుల పరిరక్షణకు కృషి
- ఆదివాసీ దినోత్సవంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి



వేదికపై మహిళతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, పక్కన మంత్రి సంధ్యారాణి, టీడీపీ పాడేరు ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి, తదితరులు

పాడేరు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): గిరిజన బతుకుల బాగు కోసం వచ్చిన మహనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, అల్లూరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శనివారం జరిగిన ఆదివాసీ దినోత్సవ సభలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. గిరిజన ప్రాంతంలో మన పిల్లలుచక్కని విద్యను అభ్యసిస్తున్నారన్నా, మన ప్రాంతంలో మనం ఉద్యోగాలు చేస్తున్నామన్నా.. అది తెలుగుదేశం పార్టీవ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబునాయుడు పెట్టిన భిక్ష అని అన్నారు. ఏజేన్సీ ప్రాంతంలో గిరి జనులే ఉద్యోగాలు చేయాలన్న లక్ష్యంతో ఐటీడీఏలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు జీవోను తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. 1994నుంచి గిరిజన చట్టాలను రక్షిస్తూ, హక్కులను కాపాడుతున్నారని అన్నారు. మన పక్కరాష్ట్రాలు ఒడిశా, ఛత్తీస్‌గడ్‌ల్లో సామాజిక పింఛన్ రూ. వెయ్యి మాత్రమే ఇస్తున్నారు. కానీ, రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కసారిగా నెలకు రూ. 4 వేలకు పెంచి ప్రతీ నెలా ఒకటో తేదీన ఇంటికి అందిస్తున్నారన్నారు. ఎన్నో గిరిజన కుటుంబాలకు ఈ పింఛన్లు జీవనాధారంగా నిలుస్తున్నాయన్నారు. ఐదేళ్ల పాలనలో మన్యంలో గంజాయి సాగుతో గిరిజన బిడ్డలు జైలు పాలయ్యారన్నారు. ఈ విషయాన్ని గుర్తించి మంత్రి నారా లోకేశ్ గంజాయి వద్దంటూ నార్కోటిక్ బృందాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలో గంజాయిని నిర్మూలించి గిరిజన బతుకుల్లో వెలుగులు నిలుపుతున్నారన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు అభివృద్ధికి, మెగా డీఎస్సీ ద్వారా 16,500 ఉపాధ్యాయ ఉద్యోగాలు అందిస్తున్న ఘనత చంద్రబాబుదేనని అన్నారు. టీడీపీ అధికారంలో ఉండగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు చంద్రన్న అనుమతులు ఇస్తే.. వైసీపీ ప్రభుత్వం అక్కడ పనులు చేపట్టకుండా మూలకు చేర్చిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ పనులను వేగవంతానికి తమ ప్రభుత్వం చర్యలు చేట్టిందన్నారు. తల్లికి వందనం పథకం గిరిజన కుటుంబాలకు ఆసరాగా ఉందన్నారు. గిరిజన కుటుంబాల్లో ఇద్దరు నుంచి ముగ్గురు, నలుగురు పిల్లలున్నా వారందరికీ ఈ పథకంతో లబ్ధి చేకూరుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే రూ. 7,500 కోట్లతో రహదారులు అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే రూ. 1300 కోట్లతో రోడ్ల నిర్మించడంతో డోలీమోతలు తగ్గాయన్నారు. మరికొన్ని రహదారుల పూర్తికి తగిన సమకారం అందించాలని ఆమె సీఎం చంద్రబాబును సభా ముఖంగా కోరారు.

గిరిజనుల ఆపద్బాంధవుడు: పాడేరు ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

బడుగు బలహీన వర్గాల, గిరిజన ప్రజల ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడని టీడీపీ పాడేరు అసెంబ్లీ నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. 2014 నుంచి 2019 వరకు సువర్ణయుగం గా అభివర్ణించారు. మన్యంలో సీసీ రోడ్లు, ప్రధాన రహదారులు తదితర అనేక సమస్యలు పరిష్కరించుకోగలిగామన్నారు. మహిళల ఆర్థిక సాధికారితకు కృషి చేశారన్నారు. మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు పెంపకానికి శ్రీకారం చుట్టి గిరిజన రైతులను పేదరికంనుంచి కాపాడేందుకు కృషి చేస్తున్నారన్నారు. పర్యాటకాన్ని అభివృద్ధికి వంజంగికి ఈ ప్రాంతాన్ని ఆయన సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గిరిజన సంక్షేమం కోసం బంగారు కుటుంబాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆదివాసీలకు శత శాతం ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఘన స్వాగతం

ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు శనివారం ఇక్కడికి వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడను హెలీప్యాడ్ వద్ద పలువురు కలిసి ఘనంగా స్వాగతం పలికారు.గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మడి సంధ్యారాణి, కలెక్టర్ దినేశ్‌కుమార్, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, జనసేన నేత వంపూరు గంగులయ్య, తదితరులు సీఎంకు పుష్పాలు అందించి స్వాగతం పలికారు. అలాగే ఇక్కడ కార్యక్రమాల అనంతరం ఆయన తిరుగు ప్రయాణమైన అయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమాల్లో విజయనగరం ఆర్టీసీ జోన్ చైర్మన్ సియ్యా రి దొన్నుదొర, టీడీపీ నేతలు పోలుపర్తి గోవిందరావు, బొర్రా నాగరాజు, కొట్టగుళ్లి సుబ్బారావు, కిల్లు వెంకటరమేశ్‌నాయుడు, మాజీ మంత్రి మణికుమారి, డప్పోడి వెంకటరమణ, బొర్రా విజయరాణి, తదితరులు పాల్గొన్నారు

శత శాతం రిజర్వేషన్లపై ఉత్తర్వులు ఇవ్వాలని వినతి



సీఎం. చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న గిరిజన సంఘం నేత అప్పలనర్స తదితరులు

పాడేరురూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీలో అర్హులైన గిరిజన యువతకు శత శాతం రిజర్వేషన్ కల్పించడంపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పాచిపెంట అప్పలనర్స వినతి పత్రం అందించారు. పాడేరు మండలంలో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సీఎంను ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా చైర్మన్ కుడుముల కాంతారావు, జిల్లా కన్వీనర్ ఎస్.ధర్మన్నపడాల్, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్.సత్యనారాయణలతో కలిసి లగిశపల్లి హెలీపేడ్ వద్ద కలిసి వినతిపత్రం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి జీవో 3 స్థానంలో ప్రత్యామ్నాయ ఉత్తర్వులు ఇవ్వామని, సుప్రీం కోర్టు తీర్పును దృష్టిలో పెట్టుకొని నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి చర్చిస్తున్నామన్నారన్నారు. అతి త్వరలోనే ఆదివాసీలకు శతశాతం రిజర్వేషన్ కల్పనకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.స్పెషల్ డీఎస్సీతో పాటు వివిధ సమస్యలపై సీఎంకు వినతి ఇచ్చినట్టు తెలిపారు.

దారెల పంచాయతీ సమస్యలపై...

ముంచంగిపుట్టు: మండలంలోని దారెల పంచాయతీ నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని శనివారం పాడేరు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి సర్పంచ్ పాండురంగస్వామి కోరారు. సర్పంచ్‌గా ఎన్నికై నాలుగేళ్లు కావస్తున్న కనీసం సమస్యలను పరిష్కరించుకోలేకపోయినట్టు ఆయన సీఎంకు వివరించారు. ఈ స్థితిలో దారెల రోడ్డు నుంచి పెద్దపేట వరకు 2 కిలో మీటర్ల రోడ్డు మంజూరు చేయాలని, కిలగాడ నుంచి గన్నెడ జంక్షన్ వరకు బీటీరోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని విన్నయించారు. గన్నెడ జంక్షన్ నుంచి టోంగికోట, వనభసింగి "వరకు బీటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.



చింతపల్లిలో ర్యాలీ చేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజనులు



జీకేవీధిలో ఆదివాసీ దినోత్సవంలో సంఘీభావం తెలుపుతున్న నేతలు



సీలేరు మండలం గంగవరంలో గిరిజన వేషధారణలో నేతలు

వాడవాడలా ఆదివాసీ దినోత్సవం



సీలేరులో చిన్నారులు థింసా నృత్యం చేస్తున్న దృశ్యం

చింతపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఎంఈవో పీవీవీవీవీ ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఆర్అండ్‌బీ మైదానంలో జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించింది. ముందుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు బౌడు గంగరాజు మాట్లాడుతూ జీవో 3ను సాధించుకునేందుకు ఆదివాసీలు ఐక్యతగా పోరాటం చేయాలన్నారు. గిరిజన ప్రాంతంలో భూబదలాయింపు, పీసా, అటవీహక్కులు చట్టాలు పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. అనంతం ఈఏడాది పదోతరగతిలో మండల టాపర్‌గా నిలిచిన లిల్లిగ్రేస్‌ని ఘనంగా సత్కరించి, నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్‌ఎం సాగిన రామరాజు పడాల్, ఎంఈవో-గెమ్మెలి బోడంనాయుడు, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు గెమ్మెలిమోహన్‌రావు, కామేశ్వరరావు, రోబ్బ వెంకట రమణమ్మ, కుడుముల వెంకటరావు, కొర్రు మత్స్యలింగం, ముర్ల వెంకట రమణ, లోచలి చిట్టినాయుడు, కాగి వెంకయమ్మ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ చైర్మన్ రీమల నవభరత్ పాల్గొన్నారు.


సీలేరు: సీలేరులో గిరిజన సంఘం నాయకులు ఆధ్వర్యంలో పుర వీధుల్లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందరంగా చిన్నారులు థింసా నృత్యప్రదర్శన చేశారు. అనంతరం డీపీవీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మార్క్‌రాజు, జిల్లా కార్యదర్శి మనోజ్, ఉద్యోగ సంఘం ప్రతినిధులు టి బుట్టో, జె ప్రసాద్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు. ధారకొండలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు విష్ణుమూర్తి, శోభా జగన్, గొర్లి గణేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ పోతురాజు గోవింద్ తదితరులు పాల్గొన్నారు. సప్పర్ల వారపు సంతలో ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిబాబు సర్పంచ్ బుజ్జిబాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గంగవరంలో గిరిజన వేషధారణతో పలువురు ఆకట్టుకున్నారు.

కొయ్యూరు: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ఆదివాసీల వేషధారణతో పలువురిని ఆకట్టుకున్నారు. అం బేద్కర్, అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్థానిక గిరిజన భవన్ ఆవరణలో గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నేతలతో పాటు ఎంపీపీ బడుగు రమేశ్‌బాబు జెండా ఆవిష్కరించారు. సాంప్రదాయ నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు. నడింపాలెంలో గాం గంటందొర, మల్లుదొర, అల్లూరి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. శరభన్నపాలెంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బూదరాళ్ళలో సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ వార్డు సభ్యుడు సంజీవ్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో డౌనూరు ఎంపీటీసీ సభ్యుడు బిడజాన అప్పా రావు, ఎస్టీ సంఘ నేతలు దేముడు మాస్టారు, ధర్మరాజు, ఆదివాసీ జేఏసీ పాడి లోవరాజు, మాకాడ బూర్గులయ్య, అశోక్‌లాల్ బూరుగు వెంకటరావు, వీఆర్వో సత్యనారాయణ, పుల్లయ్య, సన్యాసిరావు, గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నేతలు సీదరి సన్యాసిరావు నర్సు పాపారావు, నర్సి కృష్ణ, పొట్టిక పోతురాజు ఎఫ్ఎస్‌వో లక్ష్మణ్ అంబటి నూకరాజు, ఫణీంద్ర, గిరిజన సంఘం జిల్లా నేత ఎస్. సూరిబాబు, టీడీపీ, బీజేపీ జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు, పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు జెండాను ఎగరవేశారు. సర్పంచ్ మోస్య, టీడీపీ నాయకులు బాబీ, భీమన్న, జేఏసీ నాయకులు రవీంద్ర, చంటి, స్వామి, ఉపాధ్యాయుడు భాస్కరరావు, నాగులు, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి:మండల కేంద్రంలో శనివారం స్థానిక కళ్యాణ మండపంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం , జేఏసీ, అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఆదివాసీ సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా గిరిజన నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచల రామకృష్ణ మాట్లాడుతూ గిరిజన హక్కులు , చట్టాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యతప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొట్టడం రాజాబాబు మాట్లాడుతూ గిరిజన సంసృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ దుమంతి సత్యనారాయణ, రామరాజు, పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దొండా కాశేశ్వరావు, గిరిజన ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి కొర్రా మల్లేశ్వరరావు, జేఏసీ నాయకుడు కొర్రా బలరామ్, సర్పంచ్ సుబ్రద పాల్గొన్నారు

పెదబయలు: మండలంలోని మారుమూల గోమంగి పంచాయతీ పంగలం గ్రామంలో గిరిజన సంఘం నాయకుడు జంపరంగి సునీల్ ఆధ్వర్యంలో గిరిజన సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఆదివాసీ ప్రాంతంలో కనీస అవసరాలైన కూడు, గూడు సమకూర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలన్నారు



పెదబయలు మండలం పంగలం గ్రామంలో జెండా ఆవిష్కరణ



అనంతగిరి: ఆదివాసీ దినోత్సవంలో జడ్పీటీసీ గంగరాజు, తదితరులు




కొయ్యూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



కొయ్యూరులో జెండా ఆవిష్కరిస్తున్న నేతలు

ఉద్యోగ నియామకాల చట్టంపై సీఎం హామీ

- ఏపీ ఆదివాసీ జేఏసీ హర్షం



లగిశపల్లి వద్ద సీఎంకు వినతిపత్రం అందిస్తున్న ఆదివాసీ జేఏసీ ప్రతినిధులు

పాడేరురూరల్: ఆదివాసీ ఉద్యోగ నియామకాల చట్టం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంపై ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు జిల్లా చైర్మన్ రామారావు దొర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి చెప్పారు. శనివారం పాడేరు మండలంలో పర్యటనకు వచ్చిన సీఎంను లగిశపల్లిలో హెలీప్యాడ్ వద్ద కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించామన్నారు. జీవో 3 రద్దుతో ఆదివాసీలకు జరిగే నష్టాన్ని నివారించేందుకు షెడ్యూల్ ప్రాంత నియామక చట్టాన్ని చేయాలని, మెగా డీఎస్సీ పోస్టులు స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలని కోరినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్టు జేఏసీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సీహెచ్. శ్రీనివాసరావు పడాల్, సోమెలి సింహాచలం, ఎం.ఈశ్వరరావు, కేశవ్, అంజిరావు, వినోద్, జీఎస్‌యూ నాయకులు కె.కిశోర్, ఎం.బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో ప్రసవాలు సురక్షితం



గర్భిణులను తనిఖీ చేస్తున్న స్త్రీ వైద్యనిపుణులు వాసవి, శ్రీలత

చింతపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ఆస్పత్రిలో ప్రసవం పొందడం సురక్షితమని స్త్రీవైద్యనిపుణులు డాక్టర్ ఎస్.వాసవి అన్నారు. గురువారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ప్రధాన మంత్రి సురక్షిత మంత్రిత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 203 మంది గర్భిణులకు స్త్రీ వైద్యనిపుణులు వైద్యపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు తొమ్మిది నెలల్లో ఒక్కసారైన స్కానింగ్ చేయించుకోవాలన్నారు. దీనివల్ల ప్రమాదకరమైన ప్రసవాలను ముందుగా గుర్తించవచ్చునన్నారు. గర్భిణులు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటూ పోషకాహారం తీసుకోవాలన్నారు. పురిటినొప్పులు ప్రారంభమైన తరువాత ఆస్పత్రికి తరలించడం కంటే గర్భిణులు ప్రసవ సమయానికి పది రోజులు ముందుగా చింతపల్లి గర్భిణుల వసతి గృహంలో చేరాలన్నారు. ఆస్పత్రిలో ప్రసవం పొందడం వల్ల మాత, శిశు మరణాలను నియంత్రించవచ్చునన్నారు. గర్భిణులకు వసతి గృహంలో పూర్తి స్థాయి సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గర్భిణులు, సహాయకులకు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గర్భిణీ వసతి గృహం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహాల్లో ప్రసవం పొందడం తల్లి, బిడ్డ ఆరోగ్యానికి సురక్షితం కాదన్నారు. ఈకార్యక్రమంలో స్త్రీ వైద్యనిపుణులు శ్రీలత పాల్గొన్నారు.


సీలేరులో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు భూమి పూజ

- అడ్డుకున్న ప్రజాసంఘాల నాయకులు, నిర్వాసితులు
- హామీల అమలు తర్వాత పూర్తి స్థాయి పనులపై హామీ
- సద్దుమణిగిన వివాదం




సీలేరులో మెగా కంపెనీ ప్రతినిధులు ఆధ్వర్యంలో చేస్తున్న భూమి పూజ

సీలేరు, ఆగస్టు 9 , (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం సీలేరులో శనివారం పంప్డ్ స్టోరేజీ పనులను దక్కించుకున్న మెగా కంపెనీ ప్రతినిధులు పార్వతీనగర్ వద్ద గల సూరమ్మ అనే ఆమె ఇంటి వెనుక గల ఖాళీ స్థలంలో శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే, ఈ పూజ కార్యక్రమంపై గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, కూటమి, ఇతర రాజకీయనాయకులు, నిర్వాసితులకు మెగా కంపెనీ ప్రతినిధులు గానీ, జెన్‌కో అధికార్లు గానీ సమాచారం ఇవ్వలేదు. దీంతో ఉదయం భూమి పూజ నిర్వహిస్తున్న సమాచారం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కారె శ్రీనివాస్, కూటమి నాయకులు, ఆదివాసీ సంఘాల నాయకులు ఆ ప్రాంతానికి చేరుకుని అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో అధి కా రులు నిర్వాసితులకు అమలు చేస్తామన్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఇ తర వ సతులు, ఉపాధి కల్పన తదితర హామీలేవీ నెరవేర్చకుండానే ఇలా గోప్యంగా భూమి పూజను ఎలా నిర్వహిస్తారంటూ పంప్డ్‌స్టోరేజీ ఏడీఈ అప్పలనాయుడుని, మెగా కంపెనీ ఏజీఎం రవిబాబును నిలదీశారు. దీంతో జెన్‌కో ఏడీఈ మాట్లాడుతూ.. పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరనణ అనుమతులు రావాల్సి ఉందని, అవి వచ్చిన తరువాత అధికారికంగా ప్రొటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులకు, సంబంధిత మంత్రులు, జెన్‌కో ఉన్నతాధికారులు హాజరై పూర్తిస్థాయిలో పనులు ప్రారంభిస్తారని నచ్చజెప్పారు. ప్రస్తుతం మెగా కంపెనీ ప్రతినిధులు శ్రావణ మాసంలో మంచి రోజు అన్న భావనతో భూమి పూజను మాత్రమే నిర్వహిస్తున్నారని, పర్యావరణ అనుమతులు వచ్చిన తరువాత అధికారికంగా ప్రారంభోత్సవం జరుగుతుందని అక్కడికి వచ్చిన నాయకులకు, నిర్వాసితులకు చెప్పారు. ఈ క్రమంలో వా గ్వాదం చోటు చేసుకుంది. అనంతరం మెగా కంపెనీ ఏజీఎం రవిబాబు జోక్యం చేసుకుని ప్రస్తుతం నిర్వహిస్తున్న భూమి పూజ తర్వాత ఎలాంటి పనులు నిర్వహించమని స్పష్టంచేయడంతో నాయకులు, నిర్వాసితులు శాంతించారు. దీంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి దుర్గో, కూటమి నాయకులు చిటికెల రాము, కాశీ, ఆదివాసీ నాయకులు మార్క్‌రాజు, మనోజ్‌కుమార్ తదితర నేతలు పాల్గొన్నారు.



మెగా కంపెనీ, జెన్‌కో అధికారులను నిలదీస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు

ఘనంగా సినీ హీరో మహేశ్‌బాబు జన్మదిన వేడుకలు



చీరలు పంపిణీ చేస్తున్న అభిమాన సంఘం నాయకులు

పాడేరురూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ హీరో మహేశ్‌బాబు జన్మదిన వేడుకలను శనివారం అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉమానీలకంఠేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. పేద మహిళలకు చీరలు పంచారు. అలాగే, పట్టణంలోని గుడివాడలో ఉన్న అనాథ ఆశ్రమంలోని చిన్నారులు 100 మందికి, బాలపదనంలో ఉన్న 150 మందికి మధ్యాహ్న భోజనాలను ఏర్పాటు చేశారు. కేక్, సీట్లు, పుస్తకాలు, పెన్నులను చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, డాక్టర్.టి. నరసింగరావు, కొట్టగుళ్లి రామారావు, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, అభిమాన సంఘ సభ్యులు శివరాత్రి నాగేశ్వరరావు, వెయ్యాకుల సత్యనారాయణ, వియ్యపు అప్పలరాజు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, క్షత్రియ శ్రీనివాస్ సింగ్, బేరా నూక అప్పారావు, కొట్టగుళ్లి కొండాజీ, అల్లాడ నగేష్, పచ్చా బుజ్జి, అభిమానులు పాల్గొన్నారు.

గోవాడ షుగర్ ఫ్యాక్టరీని కాపాడండి

» రైతులు ప్రజాసంఘాల ఆందోళన



గోవాడ ఫ్యాక్టరీ గేటు వద్ద ఆందోళన చేస్తున్న చెరకు రైతులు, నేతలు

చోడవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గోవాడ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు, రైతులు, కార్మికుల బకాయిలు చెల్లింపు చేపట్టాలని ప్రజా సంఘాల నేతలు, రైతులు డిమాండ్ డిమాండ్ చేశారు. శనివారం గోవాడ ఫ్యాక్టరీ ఎదుట ఈ మేరకు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గోవాడ షుగర్ ఫ్యాక్టరీపై వేలాదిమంది రైతులు, కార్మికుల భవిష్యత్తు ఆధార పడి ఉందన్నారు. ఇలాంటి ఫ్యాక్టరీ ఆదుకోవడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం రూ. 60 కోట్లు విడుదల చేసి ఫ్యాక్టరీని నడపడంతోపాటు, కార్మికులు, రైతుల బకాయిల చెల్లింపులకు రూ. 30 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పరిరక్షణకు స్థానిక ప్రజాప్రతినిధులు చాలా హామీలు ఇచ్చి, ఆ తర్వాత పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఇకనైనా గోవాడ షుగర్ ఫ్యాక్టరీ భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ముందుకు ఫ్యాక్టరీని నిలబెట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మిగిలిన ఏకైక గోవాడ ఫ్యాక్టరీ మూతపడకుండా కాపాడుకోవాలన్నారు. అనంతనం ఫ్యాక్టరీ చీఫ్ ఇంజినీరు ప్రసాద్‌కు రైతులు రైతు సంఘాల నాయకులు వినతిపత్రమిచ్చారు. ఈ కార్యక్రమంలో చెరకు అభివృద్ధి మండలి ఛైర్మన్ సుంకర శ్రీనివాసరావు, నవయువ సమాఖ్య నాయకులు నందారపు భాస్కర్, సీఐటీయూ నాయకులు వీవీ శ్రీనివాసరావు. ఎస్.వీ. నాయుడు, రైతు కూలీ సంఘం నాయకులు దండుపాటి తాతారావు, జుత్తాడ జగదీశ్, సేనాపతి శ్రీనివాసరావు, కార్మిక సంఘం నాయకులు శరగడం రామునాయుడు, భాస్కర్, శరగడం అప్పారావు, పీలా రమణ, కొణతాల గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం త్వరలోనే గోవాడ సమస్యపై కలెక్టర్‌ను కలవాలని రైతులు రైతు సంఘాల నేతలు తీర్మానించారు.

కలెక్టర్‌తో ఫొటోకు మహిళల ఆసక్తి



కలెక్టర్‌తో ఫొటోలు తీయించుకున్న గృహిణులు

చీడికాడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ గిరిజన ఉత్సవానికి శనివారం కోనాం వచ్చిన జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్‌తో ఫొటో దిగేందుకు గిరి జన మహిళలు పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఉత్సవంలో కలెక్టర్ అందరిలో కలిసిపోయి మమేకమయ్యారు. కార్యక్రమం ముగిసి అనకాపల్లి వెళ్లిపోయేందుకు ఆమె సిద్ధమవుతుండగా పలు గిరిజన మహిళలు ఆమెతో ఫొటో తీసుకొని ఆనందం వ్యక్తం చేశారు.

దేవరాపల్లిలో మోస్తరు వర్షం



మెయిన్‌రోడ్డులో కురుస్తున్న వర్షం

దేవరాపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం మోస్తరు వర్షం ప డింది. పగలంతా ఎండవేడి.. సాయంత్రం వర్షం పడింది. దీంతో వాతావరణం చల్ల బడింది. ఈ వర్షం వరినాట్లుకు, సరుగుడు, కూరకాయల పంటలకు ఉపయోగపడుతుంది. రైతులు తెలిపారు.

మాడుగుల: మండల కేంద్రంలో శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఉపశమనం పొందారు.

చోరీ కేసు నిందితుడు ఆత్మహత్యాయత్నంలో పోలీసులకు సంబంధం లేదు: సీఐ

బుచ్చెయ్యపేట ఆగస్టు 9 (ఆంధ్ర జ్యోతి): చోరీ కేసులో నిందితుడు మండలంలోని ఐతంపూడి గ్రామానికి చెందిన ముచ్చకర్ల కృష్ణమూర్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయంలో పోలీసులకు ఎటువంటి సంబంధంలేదని కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐతంపూడి చెందిన ఐతిరెడ్డి శివ కుమార్ , ముచ్చకర్ల కృష్ణమూర్తిలు జూన్ 2వతేదీన గ్రామంలో జరిగిన దొంగతనం కేసులో అనుమానితులుగా గుర్తించి కేసు నమోదు చేశామన్నారు. వారి వద్ద నుంచి చోరీ సొత్తు రికవరీ చేసినట్టు చెప్పారు. శివ కుమార్ గుడిలో చోరీకి సంబంధించి రూ. 4వేలు రికవరీ చేసినట్టు చెప్పారు. కోర్టులో హాజరు పరిచినట్టు చెప్పారు. అయితే, ఈనెల నాలుగో తేదీన కృష్ణమూర్తి వ్యక్తిగత కారణాలతో పురుగులమందు తాగినట్లు తెలిపారు. పోలీసుల వేధింపులకు తాళలేక ఆయన ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్టు వస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. కృష్ణమూర్తి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నట్టు చెప్పారు.

13న జాబ్‌మేళా

దేవరాపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 13న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బండారు.సత్యనారాయణ మూర్తి క్యాంపు కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. 11 కంపెనీలు స్కిల్ డెవలప్ మెంటు శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

అంకితభావంతో పనిచేస్తే ఎనలేని గుర్తింపు



ఎంఈవో-2 మూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

గొలుగొండ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు అంకింతబావంతో పనిచేస్తే సమాజంలో ఎనలేని గుర్తింపు ఉంటుందని డిప్యూటీ డీఈవో పి.అప్పారావు అన్నారు. ఎంఈవో-2, కొత్తఎల్లవరం హైస్కూల్ హెచ్ఎంగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఏవీఎస్ఎన్.మూర్తిని జోగంపేట ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ హెచ్ఎంగా మూర్తి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. అలాగే ఎంఈవోగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-1 సత్యనారాయణ, హెచ్ఎం వానపల్లి నాగభూషణం, ఉపాధ్యాయులు బి.రామరాజు, గండేపల్లి శ్రీరామ్మూర్తి, పీఆర్‌టీయూ జిల్లా నాయకులు డీజీనాథ్, కురస వెంకటరమణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్



బాలికలతో థింసా నృత్యం చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

» అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్

» కోనాంలో అట్టహాసంగా ఆదివాసీ దినోత్సవం

» ఆకట్టుకున్న థింసా నృత్యం, గిరిజన సంప్రదాయ ప్రదర్శనలు

చీడికాడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తానని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్ అన్నారు. మండలంలోని కోనాం గ్రామంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఆకట్టుకున్నాయని అన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అభ్యర్థన మేరకు కోనాం నుంచి వాలబు వరకు బీటీరోడ్డు నిర్మాణానికి 2.10కోట్ల నిధులు మంజూరు చేస్తామన్నారు. మైదాన ప్రాంత గిరిజన రోగులకు విశాఖ కేజీహెచ్‌లో ప్రత్యేకవార్డు కేటాయింపు విషయంపై సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. గిరిజన రోగులకు ప్రత్యేక సలహాలు, సూచనలకు విశాఖలో ప్రత్యేక సెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన సమస్యలపై నర్సీపట్నం ఆర్‌డీవో కార్యాలయంలో నెలకోసారి మీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సభలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, గిరిజన సంక్షేమానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎంతో కృ షి చేశారని, అదే బాటలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పయనిస్తున్నారన్నారు. మైదాన ప్రాంత గిరిజనులను షెడ్యూల్ ఏరియాలో విలీనానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్‌తో కలసి కేంద్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రికి వివరించామన్నారు. ఆయన ప్రతిపాదనలు పంపించాలని కోరారన్నారు. చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఏజెన్సీ గిరిజనులతో సమానంగా మైదాన ప్రాంత గిరిజనులకు రిజర్వేషన్లు వర్తిస్తున్నట్టు పేర్కొన్నారు. మైదాన ప్రాంత గిరిజనుల భూములను భూస్వాములు కొనుగోలు చేయకుండా 1/70 చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

చిన్నారులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యేల నృత్యం

ముందుగా మాడుగుల మండలంలో తాటిపర్తి గిరిజన సంక్షేమ సంఘం బాలికల వసతి గృహం విద్యార్థినులు వేసిన థింసా నృత్యం ఆకట్టుకుంది. కలెక్టర్ ఎమ్మెల్యేలు చిన్నారులతో కలిసి నృత్యం చేశారు. వారితో ప్రత్యేకంగా ఫొటోలు దిగారు. అలాగే గిరిజన దంపతుల వివాహాన్ని తిలకించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు వారికి పసుపు, కుంకుమ , నూతన వస్త్రాలు అందించారు. అనంతరం గిరిగిజనులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని పరిశీలించారు. పొలంలో వరినాట్లు కలెక్టర్, ఎమ్మెల్యేలు వేశారు. ఢమరక వాద్యంతో సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో అనకాపల్లి డీఈవో గిరిజన వేషధారణ, గిడ్డి అప్పలనాయుడు పలువురు విద్యార్థులు వేసిన గిరిజన వేషధారణలతో ఆకట్టుకున్నారు. డీఈవోను కలెక్టర్, ఎమ్మెల్యేలు అభినందించారు. ఈ సమావేశంలో మాడుగుల ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజారం, సర్పంచ్ చలుగు ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ కిముడు చిన్నమ్మలు, గిరిజన సంక్షేమశాఖ అధికారి జి మంగవేణి, సభా నిర్వాహకులు సోబా సత్య రమాదేవి, చలుగు భవాని, వి.వి. రమణ మూర్తి, గ్రామ పెద్దలు చలుగు శ్రీరామూర్తి, జడ్పీటీసీ మాజీ సభ్యులు చలుగు పెద సత్యనారాయణ, పోతల రమణమ్మ, పలు శాఖలకు చెందిన అధికారులు, టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఢంకా మోగించి సభను ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయ్ కృష్ణన్



పొలంలో నాట్లు వేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు



ఎమ్మెల్యే బండారు చేయిచూస్తున్న గిరిజన వేషధారణలో పెద్దలు

సహకార సొసైటీలను లాభాల బాటలో నడిపించాలి

» ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కె.కోటపాడు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘాలను లాభాల బాట పట్టించేందుకు పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సూచించారు. శనివారం జరిగిన మండలంలోని చౌడువాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేశారు. అధ్యక్షుడిగా రాజి నారాయణమూర్తి (నాని), సభ్యులుగా గొర్లె శంకరరావు, ఈర్లే నాయుడుబాబులతో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ అ ధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ పదవులు ఎప్పుడూ బాధ్యతతో కూడుకున్నవన్న విషయం మరచిపోకుండా ప్రజలకు సేవ చేయాలన్నారు. మాడుగుల నియోజకవర్గంలో నా లుగు కోపరేటివ్ బ్యాంక్ ఛైర్‌పర్సన్ పదవులను జనసేన పార్టీ నాయకులకు అవకాశం కల్పించిన సత్యనారాయణమూర్తికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా సెంట్రల్‌బ్యాంక్ ఛైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ.. చౌడువాడ సొసైటీని మరింత లాభాల వైపు పయనించేలా పాలకవర్గం కృషి చేయాలన్నారు. ఈ సొసైటీ రూ. 12 కోట్ల టర్నోవర్‌తో 50 వసంతాలు పూర్తి చేసుకునేందుకు దగ్గరల్లో ఉందన్నారు. అర్హులకు ఎటువంటి రుణాలు కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రొంగలి మహేశ్, గ్రామ సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు, చోడవరం నియోజకవర్గం జనసేన కన్వీనర్ పీవీఎస్ఎన్ రాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బాలిబోయిన సంతోష్, నాయకులు కుంచా అంజిబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధరం, సొసైటీ సీఈవో బత్తిన సత్యనారాయణమూర్తి, దాట్ల శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, పక్కన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ కోన తాతారావు

వైభవంగా నగర సంకీర్తన

మాకవరపాలెం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వరస్వామి నగర సంకీర్తన వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. తామరం గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగర సంకీర్తన ప్రారంభించి శనివారం నాటికి 13 ఏళ్ల పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో మాకవరపాలెం బస్టాండ్ నుంచి భక్తులు కోలాటాలు, భజనలు, పాటలు పాడుతూ గుడి వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జాము నుంచి భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

నాతవరంలో చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

నాతవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిరుపేద మహిళలకు శనివారం జనసేన పార్టీ నాయకులు చీరలు పంపిణీ చేశారు. రక్షాబంధన్ పురస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యచంద్ర ఈ కార్యక్రమం చేపట్టారు. అక్కాచెల్లెళ్లు అంటే పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అభిమానమని ఈ సందర్భంగా సూర్యచంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అల్లాడి సురేశ్, గండేం దొరబాబు, వెలగల వెంకటరమణ, పోలుపర్తి శ్రీనివాసరావు, వర్రే నరసింహ, పి.పోతురాజు పాల్గొన్నారు.

ఎంఈవో-2గా కృష్ణప్రసాద్

గొలుగొండ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గొలుగొండ మండలానికి ఎంఈవో-2గా గాలి కృష్ణప్రసాద్ నియమితులయ్యారు. ఎంఈవో-2గా మూర్తి ఉద్యోగ విరమణ పొందడంతో కృష్ణప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ తెలిపారు.

భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం

కృష్ణాదేవిపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. ఏఎల్‌పురం, కొంగశింగి, సిహెచ్.నాగాపురం, లింగంపేట, పాతకృష్ణాదేవిపేట తదితర గ్రామాల్లో సాయంత్రం రెండు గంటల పాటు కుండపోత వాన పడింది. దీంతో ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో వర్షం నీరు ఎటుపోలేని దుస్థితి ఏర్పడడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధానంగా గొల్లవీధి, వినాయక, బీసీ కాలనీల్లో మురుగు నీటితో పాటు వర్షం నీరు ఏరులై ప్రవహించింది. అలాగే కృష్ణాదేవిపేట-కొంగసింగి రహదారిలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ వర్షంతో చెరువులు, గెడ్డలు నీటితో కళకళలాడుతున్నాయి. అలాగే వరి నాట్లు, ఇతర వ్యవసాయ పనులకు ఈ వర్షం ఎంతగానో దోహదపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఏఎల్‌పురం వినాయకవీధిలో సీసీ రోడ్డుపై నిలిచిపోయిన వర్షం నీరు



ఏఎల్‌పురంలో డ్రైనేజీ లేక ఇళ్ల మధ్యలోనే నిలిచిపోయిన వర్షం నీరు

కూలిన పీహెచ్‌సీ ప్రహరీ గోడ

నాతవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గునుపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ శనివారం కూలిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు బయటకు వెళ్లకుండా ఓ రైతు తన పొలంలోకి వస్తుందని అడ్డుకున్నాడు. ఫలితంగా వర్షపు నీరు బయటకు వెళ్లకుండా నిల్వ ఉండిపోయింది. దీంతో గోడ బాగా నానిపోయిన శనివారం కూలిపోయింది.



కూలిపోయిన ప్రహరీ గోడ

ఉత్సాహంగా రక్షాబంధన్ వేడుకలు

నర్సీపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రక్షాబంధన్ వేడుకలు శనివారం ఉత్సాహంగా జరిగాయి. పట్టణం, గ్రామాల్లో సోదరీమణులు తమ సోదరులకు ఆనందంగా రాఖీలు కట్టారు. ఎస్సీ బాలికల వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్ పండగను నిర్వహించారు. వసతి గృహం విద్యార్థినులు కార్యకర్తలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా సమాజంలో ఆడ పిల్లలకు రక్షణ లేకపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడ పిల్లకు అండగా ఉంటామన్న భరోసా ఇవ్వడానికి రక్షాబంధన్ సందర్భంగా రాఖీలు కట్టించుకోవడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మోహన్ సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

స్థానిక బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు స్పీకర్ అయ్యన్న పాత్రుడుకు రక్షా బంధన్ సందర్భంగా రాఖీ కట్టారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో స్పీకర్‌ని కలిసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీ సభ్యులతో పాటు రాష్ట్ర మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సభ్యులు లక్ష్మి, కృష్ణవేణిలు పాల్గొన్నారు.





స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు... ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు రాఖీలు కడుతున్న వసతిగృహం విద్యార్థినులు

బుచ్చెయ్యపేటలో....

బుచ్చెయ్యపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రక్షాబంధన్ వేడుకలు శనివారం మండలంలో ఘనంగా జరిగాయి. ఇంటింటా సందడి నెలకొంది, సుదూర ప్రాంతాలలో ఉన్న సోదరీమణులు తమ పుట్టి ఇంటికి వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి ప్రేమానురాగాలను చాటారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఫ్యాన్సీ షాపులు, స్వీట్స్ షాపులు, పండ్ల దుకాణాలు, కొనుగోలుదారులతో సందడిగా కన్పించాయి.. వడ్డాది, బుచ్చెయ్యపేట, సీతయ్యపేట, కూడలిలో రద్దీ కనిపించింది.

మాడుగులలో...

మాడుగుల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మాడుగులలో శనివారం రాఖీ పండుగ అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అక్క చెల్లెళ్ల వారి అన్నా తమ్ముళ్లకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. సోదరులు కానుకలు అందించారు. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా వచ్చి సోదరులకు రాఖీలు కట్టి ఆనందంగా గడిపారు.

మన్యంలో ముఖ్యమంత్రి



వంజంగి గ్రామంలో శంకుదేవుడికి పూజలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగి, లగిశపల్లిల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆయా గ్రామాల్లో గిరిజనులతో చంద్రబాబు మమేకమయ్యారు. గిరిజనుల వంటలను రుచిచూశారు. వారి దేవుళ్లకు పూజలు చేశారు. సంప్రదాయ విత్తనాల గురించి తెలుసుకున్నారు. గిరిజన మహిళలతో రాఖీలు కట్టించుకున్నారు. అంగన్‌వాడీ బాలలను పలకరించారు. అరకు కాఫీ రుచి చూశారు.



వంజంగి గ్రామంలో ఆశ వర్కర్లు, గిరిజన మహిళలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



వినతులు తీసుకుంటున్న సీఎం చంద్రబాబు, మంత్రి సంధ్యారాణి



సీఎం చంద్రబాబుకు రాఖీ కడుతున్న మంత్రి సంధ్యారాణి, మార్గదర్శి గిరిజ, గిరిజన మహిళ మణి



వంజంగిలో విత్తనాలను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు



వంజంగిలో గుమ్మడి పాదును పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ దినేశ్‌కుమార్, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



వంజంగి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారిని పలకరిస్తున్న చంద్రబాబు



జీసీసీ ఏర్పాటు చేసిన స్టాల్‌లో గిరిజన ఉత్పత్తుల గురించి సీఎంకు వివరిస్తున్న జీసీసీ ఎండీ

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

» ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై లక్ష్మణరావు

సబ్బవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై. లక్ష్మణరావు అన్నారు. సబ్బవరం దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో మూడేళ్లు, ఐదేళ్ల లా కోర్సుల్లో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులకు 'న్యాయ విద్య సమకాలీన పరిస్థితులు' అనే అంశంపై శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. గురువులను గౌరవిస్తూ, క్రమశిక్షణతో మెలగుతూ.. లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం కష్టపడాలన్నారు. మీ ధర్మాన్ని, కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించినప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలరన్నారు. అభ్యాసనలో సంభాషణకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. నిరంతరం సహ విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషించాలన్నారు. నేడు మీకు ఉన్న సౌకర్యాలు, అవకాశాలు నాడు మాకు లేవని, అతి తక్కువ సౌకర్యాలతో కష్టపడి ఈ స్థితికి వచ్చామన్నారు. వ్యాట్ ట్రిబ్యునల్ చైర్మన్ ఆలపాటి గిరిధర్ మాట్లాడుతూ.. నేర్చుకోవడంలో నాలుగు దశలు ఉన్నాయని, ప్రతి దశలోనూ లక్ష్యాన్ని చేరుకున్నప్పుడే ఉన్నతి స్థితికి చేరుకోగలరన్నారు. వర్సిటీ వీసీ సూర్యప్రకాశరావు మాట్లాడుతూ.. కొత్తగా చేరిన విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రతి శనివారం ప్రముఖులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై లక్ష్మణరావును సత్కరిస్తున్న వీసీ ప్రొఫెసర్ డి సూర్యప్రకాశరావు

అన్నవరంలో 300 కిలోల నల్లబెల్లం పౌడర్ స్వాధీనం

» పరారీలో వ్యాపారి.. ఇద్దరిపై కేసు » ఎక్సైజ్ సీఐ కూర్మారావు

చింతపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో అన్నవరం పంచాయతీ కేంద్రంలో ఓ వ్యాపారి వద్ద 300 కిలోల నల్లబెల్లం పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎక్సైజ్ సీఐ కూర్మారావు తెలిపారు. వ్యాపారి పరారీలో ఉన్నాడని, ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. శనివారం ఎక్సైజ్ సీఐ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం అన్నవరం పంచాయతీ కిలిమిసింగి గ్రామంలో దాడులు నిర్వహించగా.. సాగిన చిట్టిబాబు సారా తయారీ చేస్తూ పట్టుబడ్డాడన్నారు. సారా తయారీకి అమ్మోనియా పిండి, నల్లబెల్లం ఎక్కడ లభిస్తుందని చిట్టిబాబుని ప్రశ్నించగా అన్నవరం వ్యాపారి సయ్యద్ అబ్దుల్లా వద్ద కొనుగోలు చేస్తున్నట్టు చెప్పాడన్నారు. సాయంత్రం అన్నవరంలో వ్యాపారి దుకాణం వద్ద తనిఖీలు నిర్వహించగా 300 కిలోల నల్లబెల్లం పిండి లభించిందన్నారు. నల్లబెల్లం పిండిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈమేరకు సారా తయారీ చేస్తున్న చిట్టిబాబు, వ్యాపారి అబ్దుల్లాపై కేసు నమోదు చేశామన్నారు. వ్యాపారి పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామన్నారు. చిట్టిబాబుని అరెస్టు చేశామన్నారు.



స్వాధీనం చేసుకున్న నల్లబెల్లం పిండితో ఎక్సైజ్ సీఐ కూర్మారావు, సిబ్బంది

గిరిజనులకు న్యాయం చేస్తాం

... 5వ పేజీ తరువాయి

ఐటీడీఏల వారీగా గిరిజనులు, వారి సంఘాల అభిప్రాయాలను సేకరించామన్నారు. అన్ని కోణాల్లో అధ్యయనం చేసి త్వరలోనే గిరిజనులకు న్యాయం చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని సీఎం స్పష్టం చేశారు.

ఏజెన్సీకి చెందిన అరకు కాఫీని తానే ప్రమోట్ చేస్తున్నానని, ప్రపంచమంతటా మార్కెటింగ్ జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. పారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ పెట్టామన్నారు. ఇక్కడ ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తుండగా, అదనంగా మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు వేస్తామన్నారు. 1.8 లక్షల ఎకరాల్లో చెర్రీ కాఫీ సాగు చేపట్టి 90 వేల టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారన్నారు. జీసీసీ ద్వారా కాఫీ, తేనె, రాగులు, అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయించి గిరిజనుల ఉత్పత్తుల ఆదాయం మూడు రెట్లు చేసే ఆలోచన ఉందన్నారు.

మన్యాన్ని ప్రపంచంతో అనుసంధానం చేస్తాం

ఏజెన్సీ ప్రాంతాల్లో జాతీయ, రాష్ట్ర రహదారులను నిర్మించి ప్రపంచంతో అనుసంధానం చేస్తున్నామని సీఎం చంద్రబాబునాయుడు వివరించారు. ఈ ఏడాదిలోనే రూ.200 కోట్లతో 269 కిలోమీటర్ల రహదారులు నిర్మించి 203 గిరిజన గ్రామాలకు సౌకర్యం సమకూర్చామన్నారు. రూ.8,570 కోట్లతో గిరిజన జిల్లాలను కలుపుతూ 515 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. ఇందులో లంబసింగి- పాడేరు, పాడేరు- కొత్త భల్లుగూడ, కొయ్యూరు- చింతపల్లి, రంపచోడవరం- కొయ్యూరు, రాయపూర్- విశాఖపట్నం, చింతూరు- మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్ రహదారి, పలు చోట్ల ఫ్లైఓవర్లు సైతం ఉన్నాయని ఆయన తెలిపారు.

శెట్టిపాలెంలో కాఫీ పౌడర్ తయారీ కేంద్రం

... 5వ పేజీ తరువాయి

పరిశీలించారు. ఆ గ్రామాల్లో కొన్ని జిరాయితీ భూములు, మరికొన్ని డీపట్టా భూములు కావడంతో ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. అయితే స్పీకర్ అయ్యన్నపాత్రుడి ఆదేశాలతో ఈ ఏడాది మే 2వ తేదీన జీసీసీ ఎండీ కల్పనాకుమారి శెట్టిపాలెంలో కాఫీ పౌడర్ తయారీ కేంద్రం కోసం భూమిని పరిశీలించారు. ఇక్కడ అనుకూలంగా ఉండడంతో ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీంతో ఇక్కడ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

బదిలీ టీచర్లకు అందని జీతాలు

... 5వ పేజీ తరువాయి

ఆదేశాల జారీకి తీవ్ర జాప్యం ఏర్పడింది. దీంతో ఆ నెల బిల్లులు అప్‌లోడ్ కాలేదు. సాధారణంగా నిర్ణీత గడువులోగా అప్‌లోడ్ చేయని బిల్లులు మరుసటి నెల అంటే జూలై ఆరు నుంచి పదో తేదీలోగా అప్‌లోడ్ చేయాలి. అయితే జీతం బిల్లు అప్‌లోడ్ చేయాలంటే ప్రతి టీచర్‌కు పొజిషన్ ఐడీ కేటాయించాల్సి ఉంది. గత నెలలో ఆ పనిచేయలేదు. నెలాఖరున అప్‌లోడ్‌కు పొజిషన్ ఐడీ సమస్య వచ్చింది. దీంతో జూలై నెల జీతం రాలేదు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో 1,200 మంది టీచర్లు రెండు నెలల నుంచి జీతాలకు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని జీతాల విడుదలకు చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టీఆర్ అంబేద్కర్ కోరారు.

బార్‌లా తెరిచేశారు!

... 5వ పేజీ తరువాయి

మండలంలోని పలు దాబాల్లో కూడా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ విషయాన్ని పాయకరావుపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా, బహిరంగంగా ఎవరైనా మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఎంఆర్‌పీ కన్నా అధిక ధరకు మద్యం విక్రయిస్తే మద్యం షాపులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

మద్యాన్ని అనుమతిస్తే దాబాలు సీజ్

ఎల్.రామకృష్ణ, సీఐ, నక్కపల్లి రూరల్

దాబాల్లో మద్యం సేవించడం నిషేధం. ఎక్కడైనా దాబాల్లో మద్యాన్ని అనుమతిస్తే ఆ దాబాలను సీజ్ చేస్తాం. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే మద్యం షాపుల వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం.

వసతి గృహాల్లో ఉత్తమ బోధన

» బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ

విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): హాస్టళ్లలో చదివే విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, విలువలతో కూడిన బోధన చేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సత్యనారాయణ సూచించారు. శనివార జడ్పీ సమావేశ మందిరంలో ఉత్తరాంధ్ర జిల్లాల బీసీ సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్ల సదస్సు జరిగింది. ఈ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ గురుకులాల్లో చదువు, క్రమశిక్షణ, అనేక విషయాలనే బోధించి వారికి సమాజంలో మంచి పౌరులుగా తయారు చేశారని గుర్తుచేశారు. హాస్టళ్లను పరిశుభ్రంగా ఉంచడం, రుచికరమైన భోజనాన్ని అందించడం, ఆరోగ్యకరమైన పరిసరాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిభ, పనితీరు, నిర్వహణ, పరీక్ష ఫలితాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని హాస్టళ్లు, గురుకులాలకు ర్యాంకులు కేటాయిస్తామన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు మాట్లాడుతూ తాను విజయనగరం జిల్లా జొన్నలవలస బీసీ హాస్టల్‌లో ఉండి చదువుకున్నానన్నారు. అంకితభావంతో హాస్టళ్లను నిర్వహిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారనడానికి తానే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎంవీఆర్ రాజు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డీడీ కె.రామారావు ప్రసంగించారు.

గంజాయి మత్తులో వృద్ధురాలి హత్య

చీడికాడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గంజాయి మత్తులో వృద్ధురాలిని ఓ యువకుడు హత్య చేసిన సంఘటన మండలంలోని ఎల్‌బీపట్నంలో శనివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్ఐ సతీశ్ తెలిపిన వివరాలిలా వున్నాయి. ఎల్‌బీపట్నంకి చెందిన కుదర పవన్‌సాయి గంజాయికి బానిసయ్యాడు. అంతేకాకుండా మతిస్థిమితం లేకుండా తిరుగుతుండగా, అతని తల్లిదండ్రులు మానసిక చికిత్సాలయంలో వైద్యం చేయిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆ యువకుడు గ్రామానికి వచ్చాడు. శనివారం వేకువజామున గ్రామానికి చెందిన గండి పైడితల్లమ్మ(70) బహిర్భూమికి వెళ్లగా ఆమెను రాయి, కర్రతో కొట్టి హతమార్చాడు.దీనిపై మృతురాలి కుమారుడు పూర్ణశ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఆస్పత్రికి తరలించామని ఎస్ఐ తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడన్నారు.



పైడితల్లమ్మ మృతదేహం

రిజర్వాయర్ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

... 5వ పేజీ తరువాయి

హద్దులు గుర్తించి ఉపాధి హామీ పథకం ద్వారా చుట్టూ గట్టు ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో ఈ రిజర్వాయర్‌లో ఎటువంటి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు రమణమ్మ, తాతబాబు, శివతో పాటు సాగు రైతులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	85.00
లైవ్ ధర	105.00
విత్ స్కిన్	180.00
స్కిన్ లెస్	190.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504